నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 6-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 256 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

కారు మబ్బులు
ఋతువు తారుమారు
నేల నవ్వింది.

గుఱ్ఱపు డెక్క
నీటికి డెక్క చేటు
తటాకోదయం.

ఆకలి మంట
ధరలసూచి పైకి
కరువు మాయం.

ఓడిపోయారు
కాసుల ఆహం ముందు
ఆశచావదు.

చీకట్లో కారు
రోజంత వెలుగులు
ఎటు ప్రయాణం.

– రేడియమ్
సెల్: 9291527757

నిజాలు

పార్టీలెన్ని మారితేమి ?
అదే మట్టి అదే పార
పదవులెన్ని మారితేమి ?
కొత్త సీస పాతసార !.

వేదికలన్ని ఒక్కటే
వేషాలు మారుతాయి !
బాకి పడ్డ భక్తిపరుల
మొక్కులన్ని తీరుతాయి !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

ఎమ్మెల్యే చల్లా సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

వరంగల్, జులై 5: వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ ఎస్ లో చేరారు. బుధవారం గీసుగొండ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భూక్యా వెంకన్న, గుగులోత్ కమల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి గుండెల్లో కేసీఆర్ ఉంటారన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మరి ఏ ఇతర రాష్ట్రాలలో అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు కల్పతరువుగా మారిన కాళేశ్వరం: మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట, జులై 5: ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేశారని, ఇప్పుడది తెలంగాణకు కల్పతరువుగా మారిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. మల్లన్న సాగర్ (లాశయాన్ని ప్రారంభించి.. ఆ గోదావరి జలాలతో తెచ్చి మల్లన్నకు కాళ్లు కడిగి మెక్కులు చెల్లించుకున్నారని చెప్పారు. ఈ సంవత్సరం ఇంకా కాలంకాకున్నా మల్లన్న దేవుడి ఆశీస్సులతో వర్షం కోసం ఎదురు చూపులు చూడకుండా కాళేశ్వరం ద్వారా వచ్చే జలాలు ఉన్నాయని రైతులు ధైర్యంగా, నమ్మకంతో నారు పోశారన్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టిన క్యూ లైన్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మల్లన్న దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. మొక్కు తీర్చుకొనేందుకు వచ్చిన సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీమేరకు రాజీవ్ రహదారి నుంచి ఆలయానికి వచ్చేలా రూ.10.30 కోట్లు నిధులతో డబుల్ లేన్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఇక్కడికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ఉండేవి కావని మంత్రి అన్నారు. దేవాలయ అభివృద్ధికై రూ.36 కోట్లు వెచ్చించి వివిధ అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టినట్లు వెల్లడించారు. మల్లన్న కల్యాణోత్సవంలో ఇచ్చిన హామీ మేరకు స్వామివారికి బంగారు కిరీటం, వెండి తలుపులు, వెండి ముఖద్వారాలు చేయించినట్లు తెలిపారు. ఆలయ ఆవరణలోని గుట్టపై 100 గదులతో సత్రాలు త్వరితగతిన పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. గతంలో మల్లన్న క్షేత్రానికి రూ.4 నుంచి 5 కోట్లు ఆదాయం మాత్రమే వచ్చేదని, కానీ ఇప్పుడు రూ.18 కోట్ల మేర ఆదాయం వస్తున్నదని మంత్రి వెల్లడించారు.

జాతీయ స్థాయి కవితల పోటీల్లో విజేతలు

సిద్దిపేటకు చెందిన అక్షరసేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీకి అనూహ్య స్పందన లభించింది. ఉభయ రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 286 కవితలు రాగా,అందులోంచి 8 ఉత్తమ కవితలను ప్రముఖ కవి, మేడ్చల్ జిల్లా అదనపు పాలనాధికారి నర్సింహారెడ్డి న్యాయనిర్ణేతగా వ్యవహరించి ఎంపికచేశారని అక్షర సేద్యం ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బైతి దుర్గయ్య, వేల్పుల రాజు తెలిపారు. మంగళవారం సిద్దిపేటలో కవితల పోటీ ఫలితాలను వారు విడుదల చేశారు. ఈ ఎనిమిది కవితలతో పాటు మరో 26 కవితలు ఎంపిక చేసి కవితా సంకలనం రూపొందిస్తామని వారు వెల్లడించారు.

బహుమతులు పొందిన కవితలు, వారి వివరాలు:

మనిషిజాడ: పెనుగొండ బసవేశ్వర్ (కరీంనగర్), **ప్రథమ,** పశువు: చిందర రమేశ్ (జగిత్యాల), **ద్వితీయ,** కొత్తగా చిగురించాలి: డా॥ మల్లిపూడి రవిచంద్ర (హైదరాబాద్) **తృతీయ.**

ప్రత్యేక బహుమతులు: పనిదేవత, చింతా అప్పలనాయుడు (మన్యంజిల్లా), ఖాళీ మనుషులు: కళా గోపాల్ (నిజామాబాద్), నన్ను నన్నులా: డి.నాగజ్యోతిశేఖర్ (తూ.గో.జిల్లా), ఎన్నాళు ంటారు రోడ్లమీద: డా॥ జడా సుబ్బారావు (ఏలూరు జిల్లా), అవిభాజ్య దుఃఖం: ఎల్.రాజేశ్వర్ రావు (లక్సెట్టి పేట).

నేటి కందం– నేటికి అందం

కం॥ ఒంటులపుల్కమానవులు
చింతలనిడి క్లేశదశను చేర్చెదీ వ్యాధులన్
అంతమంబు పలికిన
చింతన జేయంగ వలయు శిష్టగణంబుల్ !!

జులై 6 ప్రపంచ సంక్రయిత వ్యాధుల దినం..
July 6 World Zoonoses Day...)

–రాధశ్రీ
సెల్:9494481210

పారదర్శకత, జవాబుదారితనం లక్ష్యంగా పురపాలక శాఖ దశాబ్ది నివేదిక : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జులై 5:రాష్ట్రం ఏర్పడి పదో సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా ఈసారి పురపాలక శాఖ దశాబ్ది నివేదికను విడుదల చేశామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇది చాలా సమగ్రమైన నివేదిక అని పేర్కొన్నారు. పారదర్శకత, జవాబుదారితనం లక్ష్యంగా దశాబ్ది నివేదిక ఉందన్నారు. పురపాలిక శాఖ దశాబ్ది నివేదికను మంత్రి కేటీఆర్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. 2014 నుంచి పట్టణాల అభివృద్ధిపై ప్రతి ఏటా జూన్‌లో వార్షిక ప్రగతి నివేదికను విడుదల చేస్తున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ దశాబ్ది నివేదికలో 2014 నుంచి సాధించిన ప్రగతిని పొందుపరిచామన్నారు. 26 మున్సిపాలిటీలకు కేంద్రం అవార్డులు ఇచ్చింది. కొత్త పురపాలక చట్టం తెచ్చిన సీఎం కేసీఆర్‌దే ఈ ఘనత అని తెలిపారు. తొమ్మిదేండ్లలో పురపాలక శాఖ ద్వారా రూ. 1.21 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ పదేండ్లలో 462 శాతం ఎక్కువ ఖర్చు చేశామని తెలిపారు. ఈ పదేండ్లలో చట్టబద్ధంగా రావాల్సింది తప్ప కేంద్రం రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదు అని పేర్కొన్నారు. ఏ రంగం తీసుకున్నా గతంలో కంటే అనేక రెట్లు ఎక్కువ ఖర్చు చేశామని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన వృద్ధి సాధించాం. ఈ పదేండ్లలో గణనీయమైన, గుణాత్మకమైన తేడా కనిపిస్తుందన్నారు కేటీఆర్.

నగర అభివృద్ధి కోసం అనేక ఎస్‌పీవీలు ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. ఎస్ఆర్‌డీపీ ద్వారా 35 వరకు ఫ్లై ఓవర్లు నిర్మించామని గుర్తు చేశారు. ఉప్పల్, అంబర్‌పేట ఫ్లై ఓవర్లను జాతీయ హైవే సంస్థ పూర్తి చేయలేకపోతుందన్నారు. తాము 35 ఫ్లై ఓవర్లు పూర్తి చేస్తే, వాళ్లు 2 కూడా చేయలేకపోతున్నారు. హైదరాబాద్‌లో ప్రధాన రహదారుల నాణ్యత పెరిగిందని కేటీఆర్ తెలిపారు.

వరద ఇబ్బందులను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని కేటీఆర్ పేర్కొన్నా. చెరువుల సుందరీకరణను పెద్ద ఎత్తున చేపట్టాం. ఎస్ఎన్‌డీపీ కింద నాలాలను అభివృద్ధి చేస్తున్నాం. 150 కాలనీలు గతంలో మునుపు వల్ల ఇబ్బంది పడేవి. ఎస్ఎన్‌డీపీ వల్ల ఈ ముంపు బాధ తప్పింది. హైదరాబాద్ చుట్టూ ఉన్న మున్సిపాలిటీల్లో రూ. 238 కోట్లతో 19 పనులు చేపట్టాం. ఏడు పనులు పూర్తయ్యాయి. మిగతావి కూడా పూర్తి చేశాం. హైదరాబాద్ నగరంలో 2050 నాటికి తాగునీటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఓఆర్ఆర్ పరిధిలో కూడా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని కేటీఆర్ తెలిపారు.

సెప్టెంబర్ నాటికి ఎస్‌టీపీలు పూర్తి చేస్తామన్నారు కేటీఆర్. తడి చెత్త నుంచి ఎరువులు తయారు చేస్తున్నాం. అన్ని పట్టణాల్లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. అన్ని పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు నిర్మిస్తున్నాం. ఇప్పటికే పలు చోట్ల ఈ మార్కెట్లు అందుబాటులోకి వచ్చాయని కేటీఆర్ తెలిపారు.

తొమ్మిదేండ్లలో మారిన తెలంగాణ స్వరూపం. మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, జులై 5: తొమ్మిదేండ్లలో తెలంగాణ స్వరూపం మారిపోయిందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ పేరు అంతర్జాతీయంగా మరింత ఆదరణ చూరగొంటున్నదని చెప్పారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పారిశ్రామిక దిగ్గజాలు పెట్టుబడులతో రాష్ట్రానికి వరుస కడుతున్నాయని తెలిపారు. అమెరికా (ంఎవతీతిఇఃజీ) పర్యటనలో భాగంగా ఫ్లోరిడా రాష్ట్రం టంపాలో బీఆర్ఎస్ యూఎస్ఎ కన్వీనర్ చందు తాళ్ల అధ్యక్షతన జరిగిన ప్రవాస తెలంగాణ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణకు ప్రవాసులు చేయూతనివ్వాలన్నారు. 24 గంటల కరెంట్, సాగునీరు, తాగునీరుతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనతో ముందడుగు వేస్తున్నదని చెప్పారు.

రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల కరెంట్, అందుబాటులో విత్తనాలు, ఎరువులతో తెలంగాణ సాగు దశమారిందని వెల్లడించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన రంగాలలో వేగంగా విస్తరిస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలలో ఇస్తున్న అవార్డులే దీనికి నిదర్శనమన్నారు. ఎదుగుతున్న తెలంగాణకు మట్టిబిడ్డల సహకారం కావాలని చెప్పారు.

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలుసుకో నోట్లకు ఓట్లను అమ్ముకోవద్దు

(నేదునూరి కనకయ్య, సెల్:9440245771)

భారత దేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత జాతీయ నాయకులు దేశ పరిస్థితులను దృష్టిలో వుంచకొని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంపిక చేశారు. .ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది. ఎన్నికల కమిషన్ ఏర్పడి 60 సం॥రాలైన సందర్భంగా ఎన్నికల కమిషన్ 2023 జనవరి 25న దేశంలో 12వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించింది. ఓటు హక్కు, ఓటు విలువ, 'ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన చైతన్యం కలిగించి ఓటర్లతో సదస్సులు ర్యాలీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఏడాది

"బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత "అనే నినాదం తో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుంది.

భారత్ రాజ్యాంగం 326 ప్రకారం 18 సం॥రాలు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటుహక్కు కల్పించబడింది. కుల 'మత ' లింగ ప్రాంత, ధనిక, పేద వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కుకలిపించి ప్రపంచ రాజకియ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టింది.

అభివృద్ధి చెందిన దేశాల కంటె ముందే మన దేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది.

ఓటు హక్కు అందరికీ వజ్రా యుధం అయింది. సామాన్యుని గొంతుకైంది .ఓటు హక్కు ద్వారా ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కలిగి ఉన్నాడు. తమకు నచ్చిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అధికారం వుంటుంది. ప్రజాస్వామ్యం లో ప్రజల చేతిలో సార్వ భౌమాధికారం అధికారం వుంటుంది.ఓటు హక్కు ద్వారా 5 ఏళ్ళకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ సార్వ భౌమాధికారాన్ని వినియోగిస్తారు.

ప్రజలే ప్రభువులు

అమెరికా మాజీ అధ్యక్షులు "అబ్రహం లింకన్" అభిప్రాయం ప్రకారం ప్రజలచేత ప్రజల కొరకు నిర్వహించబడే ప్రజల ప్రభుత్వం" ప్రజాస్వామ్యం అని నిర్వచించారు

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువు లు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటే పునాది.

ఎన్నికల కమిషన్

ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి తో పనిచేస్తూ ఓటరు నమోదు ఓటరు జాబితా తయారు దేశములో చట్టసభల స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో ఓటర్లు అందరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

ఓటు హక్కు నిర్లక్ష్యం

దేశంలో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోవడం లేదు1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2019 నాటికి17వ లోకసభ ఎన్నికల్లో 67 శాతం మంది ఓటు వేశారు. మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృధి పథంలో పురోగమి స్తుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్య ఓటర్లకు కనువిప్పు కావాలి..

యువత దేశ భవిత

దేశ రాజకీయాల్లో యువత క్రియాశీలకంగా పాల్గొనాలి. యువత రాజకీయాలకు దూరంగా ఉ ంటున్నారు. ఓటు వేయడం పై ఆసక్తి చూపడం లేదు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే తక్కువ వుంటుంది. పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు ఓటింగ్ పై ఆసక్తి చూపడం లేదు.

నోటుకు ఓటు ప్రజాస్వామ్యానికి చేటు

ప్రజాస్వామ్యానికి ఓటు ఆయుధం ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. కానీ రాజకీయ పార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి. డబ్బు మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటు సంస్కృతి పెరిగి ప్రజా స్వామ్యానికి చేటుగా పరిణమించింది. రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులుఎరగా చూపి ఓటు వేయించు కుంటున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయ పార్టీల మీద నియంత్రణ లేదు. ఈ పరిస్థితులు ప్రజాస్వామ్య వ్యవస్థ స్ఫూర్తికి విఘాతంగా పరిణమించాయి.

ఓటును అమ్ముకోవడం ద్వారా ప్రజలు ప్రజా ప్రతినిదులను ప్రశ్నించే హక్కును కోల్పోతారు. ప్రజాసంక్షేమం కుంటుపడుతుంది.

దేశ భవిష్యత్తు నాయకుల చేతుల్లో వుంటుంది. ఆ నాయకుల తలరాత మార్చేది ఓటు. కాళోజీ అన్నట్లు అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటి వాడో చూడాలి ప్రజలకు ఇప్పటివరకు ఏమిచేశాడో గమనించి నేరచరిత లేని నిజాయితీ వంతులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకొని అవినీతి రహిత నేరరహిత రాజకీయ వ్యవస్థకు ఓటర్లు ఉద్యమించాలి.

దేశ భవిష్యత్తు అభివృధి ప్రభు త్వాల మార్పుకు ఓటు వజ్రాయుధం లాంటిది. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చెయ్యాలి. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో చూయిస్తున్న శ్రద్ధకంటే ఎక్కువగా ఓటింగ్ హక్కు వినియోగం ఎన్నికల విధానం ఎన్నికల అక్షరాస్యత మీద దృష్టి పెట్టాలి.

రాజకీయ పార్టీలు యువత విభాగం

ఆధ్వర్యంలో ఓటు నమోదు ఓటరు గుర్తింపు ఆధార్ కార్డు తో ఓటరు కార్డు అనుసంధానం దొంగ ఓటర్ల గుర్తింపు ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తికి శిక్షణ తరగతులు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చెయ్యాలి.

ప్రభుత్వం నిర్బంధ ఓటు హక్కును కలిపించాలి.

ప్రభుత్వం ఎన్నికల కమిషన్ పౌరసమాజం యువత మహిళా సంఘాలు స్వచ్ఛంధ సామాజిక సేవా సంస్థలు ఓటు హక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి.

కళాశాలల్లో ఓటు హక్కు వినియోగం మీద సాంస్కృతిక కళా బృందాల ప్రదర్శనల ద్వారా ఓటర్లను చైతన్య పరచాలి.

"ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చెయ్యాలి" అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుంది.

భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారత దేశం చారిత్రకంగా వెనుకబడిన వర్గాలు దళితులు ఆదివాసీలు తాడితులు పీడిత వర్గాలు రాజకీయంగా అభివృద్ధి చెందటానికి ఓటు హక్కు ముఖ్యమైన మార్గం అని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియో గించు కోవాలి. ప్రజాస్వా మ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత. ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్న ఓటు వేయడానికి సిద్ధంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానంగా వర్ధిల్లాలి. ఓటు వేద్దాం ప్రజా స్వామ్య పరిపుష్టికి పాటుపడుదాం అని ఓటర్లు ప్రతిజ్ఞ చేయాలి.

రిసోర్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్..: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జులై 5:రిసోర్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ ఎదిగిందని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచంతో పోటీపడే సత్తా మనకు ఉందని చెప్పారు. ట్యాలెంట్ ఉన్న పిల్లలకు మనదేశంలో కొరతలేదని తెలిపారు. హైదరాబాద్ నానక్‌రాంగూడలో సెల్లాంటిస్ డిజిటల్ హబ్‌ను , రైట్ సాఫ్ట్‌వేర్ ఆఫీస్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆటోమొబైల్ రంగం కూడా ఇప్పుడు కంప్యూటర్ ఓరియెంటెడ్ డిజైన్స్ ద్వారా ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రభుత్వం మొబిలిటి వ్యాలి ప్రారంభించిందన్నారు. కంపెనీకి ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు అందుతాయని చెప్పారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగా హైదరాబాద్ ఐటీలో 3 లక్షల మంది పనిచేసే వాళ్లు, ప్రస్తుతం ఆ సంఖ్య 9 లక్షలకుపైగా పెరిగిందన్నారు. ఇక్కడ ఉన్న గ్రోత్ దేశంలోని ఏ నగరంలో లేదని వెల్లడించారు. వరంగల్‌లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసిందుకు రైట్ సాఫ్ట్‌వేర్ కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు. మూడేండ్లలో వెయ్యి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినందుకు అభినందించారు. రైట్ సాఫ్ట్‌వేర్ సీఈవో కృష్ణను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం టీహబ్‌లో మోబిస్–బిట్స్ పిలాని హైదరాబాద్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

నిర్మల్, జూన్ 5 : సీఎం కేసీఆర్ జనరంజక పాలన చూసి బీఆర్ఎస్ లో(ఖీూ)కి వలసలు కొనసాగుతున్నాయని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా మామ డ మండలంలోని పరిమండల్ గ్రామంలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు బుధవారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి, దేశానికి శరణ్యమన్నారు. బీఆర్ఎస్‌ది అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండా అని పేర్కొన్నారు. ప్రతి పల్లెకూ అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.

సీఎం కేసీఆర్ అద్భుతమైన పాలన, రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. శాస్త్రినగర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కేరళలో భారీ వర్షం.. పాఠశాలలు మూసివేత.. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

హైదరాబాద్, జులై 5:కేరళ రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచె త్తాయి. మంగళవారం కురిసిన వర్షానికి చెట్లు నేలకూలాయి. కొన్ని చోట్ల ఇళ్లు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలోని ఇడుక్కి, కాసరగోడ్, కన్నూర్ జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మిగి లిన 11 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మరోవైపు భారీ వర్షం కారణంగా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా ఎర్నాకులం, కన్నూర్, ఇడుక్కి, త్రిసూర్, కొట్టాయం, కాసర్ గోడ్ సహా ఆరు జిల్లాల్లో విద్యాసంస్థలు మూసివేశారు. మంగళవారం ఒక్కరోజే ఇడుక్కి జిల్లా పీర్మాడేలో 100 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిని సమీక్షించేందుకు రెవెన్యూ మంత్రి రాజన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సహా రెవెన్యూ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మరోవైపు వర్షం కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.భారీ వర్షం, బలమైన గాలుల కారణంగా కొల్లాం, అలప్పుజా, త్రిసూర్, కొట్టాయం, ఎర్నాకులం సహా పలు జిల్లాల్లో పెద్ద ఎత్తున వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. ఇళ్లు ధ్వంసమయ్యాయి. భారీ చెట్లు కూలడంతో కొల్లాం – షెంకోట్టై మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి.భారీ వర్షాలకు మధ్య కేరళ అంతటా నదుల్లో నీటి మట్టం పెరిగింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయి. పంబా నది నీటిమట్టం పెరగడంతో పతనంతిట్ట జిల్లా కురుంబన్ ముజిలో గిరిజన కాలనీకి చెందిన వందలాది కుటుంబాలు వరదలో చిక్కుకుపోయాయి. మీనాచిల్ నది కూడా ఉ ధృతంగా ప్రవహిస్తుండటంతో కొట్టాయం జిల్లాలోని పలు ప్రాంతాల నివాసితులు ఆందోళనకు గురవుతున్నారు.

ఆహ్వానము

జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్
ప్రపంచ రికార్డులు నెలకొల్పిన శ్రీత్యాగరాయ గానసభ

" కవిశేఖర " శ్రీ జన్నా భట్ల నరసింహప్రసాద్ రచించిన
" వ్యాస మంజూష " గ్రంథావిష్కరణ - డా॥ హిప్నో పద్మాకమలాకర్ గారికి
అంకితోత్సవం మరియు జన్నాభట్ల నరసింహప్రసాద్ కథలు,
నవలికలు - పరిశీలన పై పరిశోధన గావించి డాక్టరేట్ పొందిన
డా॥ మట్టా హరిక, విజయవాడ అభినందన సత్కారం

ముఖ్య అతిథి :
పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్
ప్రముఖ సాహితీవేత్త, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి

గౌరవ అతిథి : ప్రొ॥ ముదిగొండ శివప్రసాద్ చారిత్రక నవలా చక్రవర్తి
సభాధ్యక్షులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు సంపాదకులు, సా

నేటినిజం
సాహితీ కిరణాలు
website:www.netinijam.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 6-7-2023

నానీలు

ఆస్తులు పిల్లలకిచ్చి
ఆస్తికుల్ని చేశాడు
నాన్న చివరికి
నాస్తికుడయ్యాడు.

పగలంతా పనిలో
మండే సూర్యుడు
రాత్రంతా ఇంట్లో
చల్లని చంద్రుడు.

నాన్నంటే
అలుపెరుగని అల
బిడ్డల్ని ఒడ్డుకు చేర్చి
తాను సంద్రంలోనే.

ఆస్తుల్నే కాదు
హృదయమూ రాసిచ్చాడు
నాన్న ఇప్పుడు
గుండె లేనిమనిషి.

-వెన్నెల సత్యం
9440032210

ఘంటారవం

పరాజయాన్ని
పట్టించుకుంటే ఎలా?
విజయానికి ముందు
విరామం కదా

కన్ను మూసేవరకు
కలాన్నిమూయకు
కళ్ళు మూసినవారిని
మేల్కొల్పటం మానకు.

విజేతల చేతలు
చరితలు
పరాజితలు వెతలు
భూస్థాపితాలు.

తెలుగు సాగితే
వెలుగు
తెలుగు ఆగితే
తెగులు

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

తెలుగులో తీర్పులను స్వాగతిస్తున్నాం: జూలూరి గౌరీశంకర్

మున్సిఫ్, జిల్లా కోర్టుల్లోనూ తెలుగులో తీర్పులు వెలువరించేలా ఉత్తర్వులివ్వాలని సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ హైకోర్టు న్యాయమూర్తులను కోరారు. ఈ మేరకు జస్టిస్ సి. నవీన్‌రావు, జస్టిస్ భీమపాక నగేశ్‌లను సోమవారం కలిసి విన్నవించారు. ఇటీవల హైకోర్టులో తెలుగులో తీర్పు ఇవ్వడాన్ని తెలంగాణ సమాజం స్వాగతిస్తోందని పేర్కొన్నారు. అనంతరం గౌరీశంకర్ రాసిన **'తెలుగులో తొలి తీర్పు'** పుస్తకాన్ని న్యాయమూర్తులు ఆవిష్కరించారు.

నల్లకాకి

ఎప్పుడు ఎగిరొచ్చిందో
న్యూజెర్సీ వీధుల్లో
తచ్చాడుతోంది
ఎంత పొడిచినా
ముక్కు ముక్కలవడమే కానీ
పూచిక పుల్ల కూడా
దొరకని వీధి అది.
గతుకుదామంటే
మెతుక్కి గతిలేదు
పిండాలు తిని.. కడుపు నింపుకునే
నల్లకాకి
ఆగి ఆగి నావైపు చూస్తోంది
'డస్ట్ బిన్' మీద వాలి
'సీల్డ్ ప్లాస్టిక్' సంచుల్ని
చీల్చడానికి దాని విశ్వ ప్రయత్నం
బ్రెడ్ ముక్కలు కొత్త రుచుల్ని అందిస్తుంటే
లయబద్ధంగా మెడ సారిస్తోంది.
నలుపు కదా..
అంతటా వివక్షే!
'ఎయిర్ పోర్టు'ల్లో
గుంపులు గుంపులుగా
మూగుతారు కాకుల్లాంటి మనుషులు
'వీర్ ఫైయిర్లు' లాగుతూ
'ట్రోలీల్లో Luggage ఈడుస్తు
Small Change Please అని చేతులు
చాపుతూ
'Petrol Bunk' లో చెమటలు ధారపోస్తు
నలుపు మనుషులు.. నల్లకాకులు
తెలుపు రాజ్యంలో నల్లటి ప్రపంచం.
కడుపు కాలితే ఏంచేస్తారు?
అప్పుడప్పుడు పిస్టల్స్‌తో బెదిరిస్తారు
మనషి రంగు ఏదైతేనేం?
ఆకలి రుచి ఒకటేగా
వివక్ష లేని సమాజం కావాలి
అలాంటి దేశం దొరకాలి
తిరుగు ప్రయాణంలో
కిటికీ తెరిచి చూసాను
విమానం రెక్క మీద
నల్లకాకి.
నాతో బాటు ఎగిరొస్తోంది
వివక్ష లేని ప్రదేశానికి
మేరా భారత్ మహాన్

- రమణ వెలమకన్ని
సెల్: 9866015040

సాహితీకిరణం మాసపత్రిక 14వ వార్షికోత్సవ సభలో బాలల కథల పోటీలో బహుమతి పొందిన బైతి దుర్గంకు బహుమతి ప్రదానం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డా॥కె.వి.రమణాచారి, బైస దేవదాసు, వంశీరామరాజు

పుస్తక సమీక్ష

అయిదు దశాబ్దాల కథా ధోరణులు

సమకాలీన తెలుగు సాహిత్యంలో సింహప్రసాద్ (పూర్తి పేరు చెలంకూరి వరహ నరసింహ ప్రసాద్) కో విషిష్టస్థానముంది. 1973లో వ్రాయటం మొదలుపెట్టి ఇప్పటివరకు 500పైగా కథలు వ్రాసారు. 72 నవలలు, నాటకాలు, నాటికలు, కవితలు, హిందూ ధర్మంపై వివాహవేదం, తిరుమల దివ్యక్షేత్రం లాంటి ఉద్గ్రంథాలను వెలయించారు. ఏది వ్రాసినా, ఉన్నతమైన విలువలు, సమాజ అభ్యుదయం ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణం రచనలలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ప్రతిరచన వెనుక లోతైన శోధన, నిబద్ధత మనోల్లాసాన్ని కలిగిస్తాయి. సింహప్రసాద్ రచన అచ్చుకాని, పత్రిక లేదంటే అతిశయోక్తి కాదు. 'రాశి'లోనే కాదు,'వాసి'లో కూడా అద్వితీయుడననిపించు కున్నారు. ఇప్పటివరకు (30 జూన్ 2023) 135 కథలు బహుమతులను గెలుచుకున్నాయి. పోటీలో నిలబడి,అనేక వడపోతలకు గురియై



రచయిత ఎవరో ఆయన నేపథ్యమేమిటో న్యాయనిర్ణేతలకు అజ్ఞాతంగానే ఉంటూ సయితం,బహుమతి పొందగలగటం అసాధారణ ప్రజ్ఞకు నిలువెత్తు నిదర్శనం. తెలుగు సాహిత్యంలో బహుశా ఏ కథా రచయితకు దక్కని అరుదైన, అద్వితీయమైన కీర్తి ఇది. వీరి రచనలు కొన్ని కన్నడ, హిందీ, తమిల, ఆంగ్ల భాషల్లోకి కూడా అనువదింపబడ్డాయి. ఆయా భాషల్లో కూడా ఈ అనువాద కథలు ప్రముఖంగా నిలబడి ప్రశంసలందుకోవటం విశేషం. పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల పురస్కారాలు అందుకున్నారు. వీరి రచనలపై శోధించి పి.హెచ్.డి పట్టాలు పొందారు కొందరు. ప్రముఖ సాహితీవేత్త స్వర్గీయ డా॥ వేదగిరి రాంబాబు పేరిట ఏటా యువ కథానికా పురస్కారం బాలసాహిత్య పురస్కారంతో అంద చేస్తున్నారు.

ప్రస్తుత ఈ కథా సంపుటిలో 125 కథలున్నాయి. లోగడ 2018లో అప్పటివరకు బహుమతిపొందిన 63 కథల సంపుటిని వెలువరించారు. ఆ సంపుటికి వచ్చిన ప్రశంసల వల్ల ఇపుడు ఈ సంపుటిని ప్రచురిస్తున్నారు. లోగడ 63 కథలు ఆ తర్వాత 2022 వరకు బహుమతులు పొందిన 62 కథలు వెరసి 125 కథలను ఒకే సంపుటిగా ప్రచురించారు.

ఉత్తమ కథాంశం, కథనం ఎత్తుగడ, ముగింపు కొసమెరుపు ఈ కథల ప్రత్యేకతలు. సింహప్రసాద్‌గారి కథల్లో ప్రత్యేకతలు-

వైవిధ్యంతో కూడిన కథలివి. కల్పన జోడించినా, కథల్లో వాస్తవికత ఉంటుంది. మానవతావాదం సామాజిక స్పృహ కథల్లో అడుగడుగునా కనిపిస్తుంది. మధ్యతరగతికి దిగువ ఉన్న వారి బ్రతుకులు ఆశ, నిరాశ మధ్య అటూ ఇటూ కొట్టుకు లాడినా కథల్లో ఆశావాదం కనిపిస్తుంది. రేపుక్రొత్త సూర్యోదయాన్ని చూడగలుగుతాను అన్న ఆశతో కథలు ముగుస్తాయి. ప్రతీకాత్మతగా దీపాలన్నీ వెలిగాయనో (రుక్మిణీ కళ్యాణం) నోటు మీది గాంధీ తాత నవ్వాడనో (గాంధీతాత నవ్వేడు) నవ్వు వెన్నెల వాడలా, ఆశల నడకలా అమృత ధారలా ఉందని(దృక్పథం) చెబుతారు. హాస్పిటల్ వాతావరణం, పల్లెటూరు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం, గృహ ప్రవేశ సమయాన ముందు ఆవు, దూడను తోలటం, ప్రాజెక్టు వచ్చి ఊరు మునిగిపోతోంటే నిర్వాసితుల బాధ, కరోనా కష్టకాలంలో 1500 మైళ్ళు కాలి నడకన నడిచివెళ్ళే ఉపాధి కోల్పోయిన కార్మికులు, విస్తృతమైన ప్రపంచం కళ్ళెదుట నిలుపుతారు సింహప్రసాద్‌గారు. రైతు కుటుంబం లో పుట్టినా, వీరి అవగాహన అవధులు లేనిది.

ఎన్నుకున్న విషయం కన్నులకు కట్టిస్తారు. సూర్యుడింకా తెల్లచొక్కా తొడుక్కోలేదట! అంటే పూర్తిగా తెలవారలేదు అని అతడిలో ప్రవహి స్తున్నది రక్తం కాదు ఆనందం (చుక్కలు) కనురెప్పల్ని కనిపించని దారంతో పైకిలాగి కుట్టేసినట్లు (కుబు సం), అతి సహజమైన వర్ణనతో అలరారుతాయి కథలు.

ఎత్తుగడతో మొదటి వాక్యంలోనే ఆసక్తిరేపు తారు. బాసుదేవుడు అర్జంటుగా రమ్మనే సరికి హడలిపోయాడట (బుజ్జి ఇల్లు-బుల్లిరాణి) సుడిగాలిలా నా రూంలోకి దూసుకొచ్చాడు రాజు (హౌస్) సుందరి సుబ్బారావులను కొత్తగా పెళ్ళయింది జాతకాలుతో పాటు పేర్లూ భలేగా కలిసాయని (ఒట్టు కథ) వ్యాటా! త్రీడేస్‌లీవా? ఇటీజ్ జస్ట్ ఇంపాజిబుల్ (రేపింతే) ఉదాహరణలు. ముగింపులో రచయిత చూపిన శిల్ప వైశిష్ట్యం అద్భుతం అనిపిస్తుంది. చెప్పింది ఒక్క వాక్యమే అయినా పదివాక్యాల మేర ఊహించుకోగలిగినంత విషయం చెప్పకుండానే చెబుతారు. కథకు ముగింపు పెరటి ద్వారం కాదు సింహద్వారమే నంటారు వీరి రచనలపై పి.హెచ్.డి. పొందిన డా॥ వెంకట నరేంద్ర ప్రసాద్. నిరాశలో కూరుకుపోయిన శ్రీరాములు భార్యరత్నాలు. సంపాదించే మార్గాలన్నీ మూసుకుపోతే, అందరం కలిసి చద్దామని విషయం కలిపిన బిర్యానీ పొట్లం తెస్తాడు. అయినా రత్నాలులో ఆశ చావలేదు. పొట్లాన్ని బయట పడేస్తారు. కొద్దిరోజులకు శ్రీరాములుకు డ్రయివర్ ఉద్యోగం, కారుతో సహా దొరుకుతుంది. ఏమీ లేవు అనుకున్న ఆయనకు కూడా గూడూ దొరుకుతుంది. అపుడు రత్తాలు నవ్వు 'వసంతకాలపు వేకువ వెలుగులా ఉందట!" (మళ్ళీ విత్తనంలోకి).

సాదృశ్యాలు అన్యాపదేశ్యాలు, వర్ణనాశిల్పం, ఏకోణం నుంచి పరికించినా మంచి రుచులూరే కథలు రాసారు. చిత్రం ఏంటంటే వీరి కథలు వేసుకున్న కొన్ని పత్రికలు మూతబడ్డాయి. కొన్ని 'ఆన్‌లైన్'కు వెళ్లిపోయాయి. అయినా సింహప్రసాద్ కథలు ఇంకా సజీవంగా నిలిచాయి. మరో నాలుగు తరాలు నిలుస్తాయి కూడ! రచయితకు అభినందనలు.

ప్రతులకు:
నవోదయ బుక్ హౌస్
సెల్:9000413413
మరియు శ్రీశ్రీ ప్రచురణలు
61668

- కూర చిదంబరం
సెల్: 8639338675

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీరారెడ్డి, విశ్వేక్సేనుడు వినోద్ తదితరులు.

ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని వక్తలు సూచించారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రీడ్ ఇండియా గ్రూప్ ఆఫ్ లైబ్రరీన్ ఆధ్వర్యంలో 50 మంది ప్రతిభావంతులైన రచయితలతో 100 పుస్తకాల ప్రత్యేక సేకరణ సెట్ ఇంటింటికీ గ్రంథాలయం పేరుతో జ్ఞానవీరిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, కడప ఎక్సైజ్ డీఎస్పీ విశ్వేక్సేనుడు వినోద్, ప్రముఖ రచయితలు విశిష్ట వంశీ, వంగిపురం శ్రీనాథ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనంతో మనసుకు ప్రశాంతత, కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఉత్సాహం ఏర్పడతాయని అన్నారు. కార్యక్రమంలో రీడ్ ఇండియా గ్రూప్ ఆఫ్ లైబ్రరీన్, నిర్వాహకుడు రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సునందామృతం

అపరాహ్ణము అంటే మిట్ట మధ్యాహ్నము. ఛాయ అంటే నీడ.

పన్నెండు గంటలు దాటినప్పటి నుండి సూర్యుని యెండకు నీడ క్రమక్రమంగా పెరుగుతూ ఉంటుంది.

అలా పెరిగే నీడను మంచి స్నేహానికి ప్రతీకగా చెబుతారు.

చెడు స్నేహం ఉదయకాలపు నీడ వలె మొదట పొడవుగా పెద్దదిగా వుండి రాన్రాను తగ్గి కురచగా అవుతుంది.అంటే అలాంటి వారిది అవకాశవాద స్నేహమన్నమాట.అవసరం తీరగానే తగ్గిపోతుంది.

కానీ మంచివారితో స్నేహం అలా కాదు. మొదట మిట్ట మధ్యాహ్నం నీడలా చిన్నదిగా మొదలై క్రమక్రమంగా పెరుగుతూ,ప్రాణ స్నేహంగా మారుతుంది.

ఇలా చెడ్డ వారి,మంచి వారితో స్నేహానికి ప్రతీకగా ఈ అపరాహ్ణ ఛాయా న్యాయమును ఉదహరిస్తూ ఉంటారు.

దీనికి సంబంధించిన ఏనుగు లక్ష్మణ కవి పద్యాన్ని చూద్దాం".

మొదల జూచిన గడుగొప్ప పిదప గుఱచ/ యాది గొంచము తర్వాత నదికమగుచు/ దనరు దినపూర్వ పరభాగ జనఇతమయఇన ఛాయ పోలిక గుజన సజ్జనుల మైత్రి.

అలాగే దీనిని చేసే పనులకు కూడా అన్వయించుకోవచ్చు.

అపరాహ్ణ ఛాయా న్యాయము

కొందరు అట్టహాసంగా ప్రారంభించిన పనిని చివరి దాకా కొనసాగించకుండా మధ్యలోనే వదిలేస్తారు.

చూసేవారికి మొదట ఆశ్చర్యం ,ఆ తర్వాత అసంతృప్తి కలుగుతుంది.

మరి కొందరు నిదానంగా ఓ చిన్న మంచి పనితో మొదలు పెట్టి క్రమంగా విస్తరింప చేస్తూ ఉంటారు.

అది మధ్యాహ్నం నీడలా చిన్నదిగా మొదలై క్రమక్రమంగా పెరుగుతూ అందరి దృష్టిని ఆకర్షించి ఆదరాభిమానాలు పొందుతుంది. కాబట్టి చేసే స్నేహమైనా, పనైనా మంచిదిగా అపరాహ్ణ ఛాయా న్యాయములా ఉండాలి.

-పురిమళ్ల సునంద
9441815722

సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ప్రకటనకు స్పందన

ఔత్సాహికులైన భావి కవులు, రచయితల కవిత, కథ,అనువాద ప్రక్రియల్లో తొలి పుస్తకం తామే ముద్రించి ఇస్తామని సుశీలా నారాయ ణరెడ్డి (సినారె సతీమణి) ట్రస్టు ఇచ్చిన ప్రకటనకు విశేష స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల నుంచి 45 మంది కవులు, రచయితలు తమ రచనల్ని పరిశీలనకు పంపిం చారని, నిపుణులు వాటిలో పది ఎంపిక చేశారని ట్రస్టీ సి. గంగ, ట్రస్టు ప్రధాన కార్యదర్శి డా॥ జుర్రు చెన్నయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వరిగొండ సత్య సురేఖ, శ్రీదేవి వేణు గోపాల్, బెంగళూరు లో ఐఏఎస్ అధికారిగా పని చేస్తున్న ఆకురాతి పల్లవి, పల్లె దీక్షిత్ గౌడ్ (దుబ్బాక), చిన్నపట్ల హరిప్రియ (రంగారెడ్డి), కందివనం స్వార్తి (మహబూబ్‌నగర్), ఎం.ప్రణవి (నిజామాబాద్), కైకాల సుమలత (గుడివాడ), పెండ్యాల గాయత్రి (సింగరాయకొండ), తన్నీరు శశికళ (నాయుడుపేట) రచనలు ఎంపికయ్యా యని వెల్లడించారు. వీరి రచనల్ని ముద్రించి ఈనెల 27న హైదరాబాద్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా॥ దేవులపల్లి రామానుజరావు కళామంది రంలో డా॥సి. నారాయణరెడ్డి 92వ జయంతి ఉత్సవంలో ఆవిష్కరించి, తొలి ప్రతులు ఆయా కవులు, రచయి తలకే అందజేస్తా మన్నారు. వివరాలకు 94400 49323లో సంప్రదించాల న్నారు.

నీవు సల్లగుండాలె

(వచన కథా కావ్యం-24)

ఫూలే సాధించిందెంత?
సావిత్రి జీవితం బోధించిందెంత??
అని నిరాశావాదపు గిరి గీసుకొని
నిశ్చలంగా ఉంటే
అంబేద్కర్ వంటి అమృతమూర్తులు
గాంధీజీ వంటి సౌజన్య కీర్తులు
తరతరాల్లో
తెరలు తెరలుగా
ఆవిర్భవించేవారు కారు!.

తమ సుఖానికి
అడ్డంకులను తొలగించుకుంటూ సాగడం
స్వార్థం
తమలాంటి కష్టం వేరెవ్వరికీ కలగరాదని
ఆచరణాత్మకంగా ప్రయాణించడమే
పరార్థం
లాభనష్టాల బేరిజు వేసుకొని
ఆచితూచి జీవితాన్ని డిజైన్ చేసుకోవడం
'ఒక గొప్ప కళ' అనిపించవచ్చు
ఆ కళామందిరం కామన్ పీపుల్ అడ్డా!
ఈ లెక్కల తొక్కలను పక్కకు నెట్టి
ఎదురయ్యే సవాళ్లకు
బెదరకుండా సాగిపోవడం
మహనీయుల మార్గం !.
ఆ మార్గ గాములే చరితార్థులు!
చరిత్ర నిర్మాతలు!!
వాళ్లు చరిత్రలో స్థానం కోసం ఆరాటపడలేదు
కొత్త చరిత్ర లిఖించడానికి పోరాడలేదు
వాళ్ల అడుగుజాడల్లో
చరిత్ర నడిచి మురిసిపోయింది
ఆ చల్లని గాలి
తరాల అంతరాలు దాటి
వీచుతూ
అక్కడక్కడ తమ ఆనవాళ్లను వదులుతుంది
అటువంటి ఆనవాలు సరయు !

సర్వ సమానత్వం కాకున్నా
మానవత్వాన్ని బతికిస్తే
ఆ నీడలో
చాలామంది హాయిగా బతికేస్తారన్న నమ్మకం
ఆమె దారి దీపం!
అదే ఆమెను దారి దీపంగా మలచసాగింది.

సంప్రదాయాల ఇనుప గోడల్ని
కూల్చాలనుకోవడం అవివేకం!
అవి ఇనుప గోడలని గుర్తింప చేయడం
తొలి అడుగు
సమాజ పురోగతికి అడ్డంకిగా మారడాన్ని
తెలిసేటట్లు చేయడం తెలివి!

మనిషిని 'మనిషీ' అంటే కోపం!
'రాక్షసుడు' అంటే తాపం!
'దేవుడు' అంటే
చూపిస్తాడు ప్రతాపం!!!

రాయిని దేవుడనుకోవడం కంటే
మనిషిని దేవుడనుకోవడంలో
తప్పు లేదు కదా!

మనిషిలోనే దానవుడు - దేవుడూ...
మంచి చేస్తే పుణ్యం - చెడు చేస్తే పాపం!
చెడు చేయకుండా ఆపగలిగితే
సమాజాన్ని కాపాడగలం

మంచి చేసేటట్లు ప్రేరేపించగలిగితే
ఆనందగీతి పాడగలం.

నిద్రలేని రాత్రులతో ఇదే విషయాన్ని
ముచ్చటించింది సరయు
తనలాంటి దీనుల గాథలను
కన్నీటి గీతాలుగా ఆలపించింది
చదువుకున్న ప్రతి మనిషి మీద
ప్రశ్నలను సంధించింది
అప్పుడర్థమయ్యింది.

నిజంగా చదువుకున్న వాళ్ళెవరూ లేరని...
అవసరాలు నెరవేర్చడమే అసలు చదువని!
ఎవరెవరి అవసరాలు ఏవో,
వాటిని నెరవేర్చగల మార్గాలేవో
అన్వేషించడం మొదలుపెట్టింది...

అది సత్ప్రయోజనాన్ని ఇవ్వాలని,
ఆమె ప్రయాణం 'సల్లగుండా'లని
ముందు నడిచిన మహోన్నతులు
వెనుదిరిగి చూసినట్లున్నారు
ఆమెకు
జయం కలుగుతుంది...
కదా!

-దోరవేటి
సెల్:9866251679

పోటీపరీక్షల విద్యార్థులకు ప్రామాణిక గ్రంథం తెలంగాణ ప్రముఖ కవులు, కావ్యాలు



"తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు" గ్రంథావిష్కరణలో చిక్కా రామదాసు, డా॥ ఆచార్య ఫణీంద్ర, రచయిత వడ్డేపల్లి కృష్ణ, డా॥జూలూరు గౌరీశంకర్, డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డా॥మామిడి హరికృష్ణ, డా॥అమ్మంగి వేణుగోపాల్, డా॥ నాళేశ్వరం శంకరం, అయినంపూడి శ్రీలక్ష్మి. ○ రచయితను సత్కరిస్తున్న అతిథులు డా॥జూలూరు గౌరీశంకర్, డా॥వకుళాభరణం కృష్ణమోమన్‌రావు

తెలంగాణ సాహిత్యం, కవుల్లో ఉన్నటువంటి అజరామరమైన సాహిత్య సృష్టిని సమాజానికి అందించిన మనం వెనుకబడిలేమని, సాహిత్య విలువలు చాలా గొప్పవైనవని చెబుతూ డా॥ వడ్డేపల్లికృష్ణ రచించిన తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు గ్రంథం ఆవిష్కృతం కావడం చాలా ఆనందంగా ఉందని, పిహెచ్‌డి, సివిల్ సర్వీసెస్, వివిధ పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రామాణిక గ్రంథంగా మలిచారన్న తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఇదొక గొప్ప ప్రయోగం, ప్రతిష్టాత్మకం , ఇలాంటి ప్రయత్నాలు మరిన్ని చేయాలని, తెలంగాణ జనజీవనం ప్రతిబింబించే విధంగా గ్రామీణ చిత్రాన్ని అక్షర రూపంలో తీసుకువచ్చేం దుకు కృషి చేయాలని ఆయన కోరారు.

స్వచ్ఛమైన కవిత్వం, కావ్యాలు, రచనలు చేయాలంటే ముందు స్వచ్ఛమైన మనస్సు, సాహిత్యంపై పట్టు, మమకారం ఉండాలని, అందుకు నిదర్శనమైన వడ్డేపల్లికృష్ణ రచించిన ఈ గ్రంథం తార్కాణంగా నిలుస్తుందని జూలూరు గౌరీశంకర్ అభివర్ణిస్తూ త్వరలో ఇంటింటికీ పుస్తకం అనే రోజులు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కలహ ంసి ఆర్ట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభా రతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ రచయిత, కాళోజీ పురస్కార గ్రహిత డా॥ అమ్మంగి వేణుగోపాల్ సభాధ్యక్షతన జరిగిన ప్రముఖ కవి, విమర్శకుడు డా॥ వడ్డేపల్లి కృష్ణ రచించిన తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు గ్రంథ పరిచయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు గౌరవ అతిథులు జూలూరు గౌరీశంకర్, డా॥ మామిడి హరికృష్ణ, డా॥ నాళేశ్వరం శంకరం, డా॥ ఆచార్య ఫణీంద్ర, అయినంపూడి శ్రీలక్ష్మి, చిక్కా రామదాసు, చౌదూరి నరసింహారావు తదితరులతో కలిసి తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు గ్రంథ రచయిత డా॥వడ్డేపల్లి కృష్ణను ఘనంగా సత్కరించి, అభినందించి ప్రసంగించారు.

వివేక వాణి

హైకూలు

నీ పిలుపుకు
మది ఆలపించింది
వేణు గానమై.

నా చిన్నతనం
ఎయిర్ కండీషనర్
విసన కర్ర.

సేదనిస్తుంది
అలసినప్పుడల్లా
పిల్ల తెమ్మెర.

బాల్యమంతా
సుగంధ పరిమళాలే
మట్టి రేణువులు.

తలచుకుంటే
మది పులకిస్తుంది
బాల్య స్మృతులు.

విను వీధుల
మంచు కురిసినట్టు
వెండి వెన్నెల

–కయ్యూరు బాలసుబ్రమణ్యం
7780277240

వాస్తవికతలు...!

కపట మాట లన్ని కలతలు కల్గించు
చాపక్రిందపారు జలమురీతి
కొంపముంచు వాళ్ళు కుదురగా నుందురు
తెలిసి మసలు కొనుము తెలివితోడ!

అడుసు తొక్కనేల కాలు కడగనేల
మంచి దారి లోన మసలుకొనుము
అడ్డమార్గ మెపుడు యవరోధమే సుమ్మి
నీతిపథ మెపుడు నిర్మలంబు!

సంఘమందు పనులు సంతసమున జేసి
మంచిపేరుతోడ మన్ననందు
స్వార్థరహిత సేవ సత్ఫలాన్నిచ్చియు
భావిప్రగతి కిలను బాటయగును!

ఇష్టమైనపనులు కష్టమై ననుజేయి
నష్టపరచు మాట మాను కొనుము
చెరప కిలను నీవు చెడెదవ నెరిగియు
తెలిసిమసలు కొమ్ము తెలివి తోడ!

నిష్కపటమువల్ల నిర్మల మనమౌను
నీతి బుద్ధి యున్న నిత్యహాయి
అల్పజ్ఞానమిచ్చు హానికర మసూయ
ద్రుంచి వేయగాను మంచికలుగు!

గుణముకల్గినట్టి గుణవంతులెప్పుడు
పేద లైన గాని బీద లైన
సద్గుణంబుగల్గి చవటలుకాకుండ
కూలినాలితోడ కుదుట గుండ్రు!

పైన మంచిమాట పల్కెడి వాడును
లోనకుట్రజేయు లుబ్దగుణుని
నమ్మరాదుయెపుడు నయవంచకుడినెప్డ
అంతరంగమెరిగి యడుగు లిడుము!

ఉన్నదున్నమాట యుత్కం టలేకుండ
మాటలాడువాడు మంచి వాడు
మర్మగర్భుడైన మాలిన్య భావుని
మాటవలన మనకు చేటు గల్గు!

ద్వేషభావమిచ్చు దీనహీనగుణము
కఠినమనమువల్ల కరుణజచ్చు
క్రౌర్యబుద్ధివల్ల కలుగును నాశంబు
వెన్నలాంటిమనసు వెలుగులీను!

లోభతత్త్వమెపుడు లోపభూయిష్టమే
మోహగుణము చూడ మోసకారి
తామసంబువల్ల తార్కికభావము
జచ్చిచెదునుజూడ సారమరయ!

పరులపైననింద పాపకారణమౌను
మోసగుణమువల్ల మోదమణుగు
క్రూరునిమదియందు కూడదుజ్ఞానంబు
తరతరాలచరిత తత్త్వమిదియే!

దారిదప్పినీవు ధర్మపథమువీడ
భయము పడగనీడ బాధపెట్టు
ధార్మికంబువదల దైన్యమౌజీవిక
హీనహింసలన్ని యిడుపుజేరు!

సరళమార్గమైన సత్యంబువీడిన
కరుకుతనము హెచ్చి కాలుడౌను
వీనివలనకూడ యిక్కట్లువనగూడు
భ్రష్టుబట్టిపోవ భావిచెడును!

అక్రమార్జనంబు యవినీతి దారియే
కోట్లుగూడబెట్ట కోర్కెవలదు
సక్రమైనరీతి సాధించినధనంబు
భావిజీవితాన భాగ్యమౌను!

కుక్కనాశపడును బొక్కనుతినుటకు
నక్కతెలివి చూడు మాంసమాశ
విత్తమాశకోరి విపరీతపు నరుడు
గుడులు త్రవ్వుచుండు గుట్టుగాను!

ఉన్నదున్నమాట యుత్కం టలేకుండ
మాటలాడు వాడు మంచి వాడు
మర్మ గర్భుడైన మాలిన్య భావుని
మాటవలన మనకు చేటు గల్గు!

ఆరునూరుగాని యరుదైననిజమును
పల్కువాడెమహిన పండి తుండు
పెక్కుమాట లాడ పేరేమి రాదయా
చిచ్చుబెట్టు మాట చెరుపు జేయు!

పైరవీలతోడ పలు బిరులొందగా
నిక్కమైన కీర్తి నిజము జెడును
ఆచితూచినీవు యడుగెయ్యకున్నను
ఉన్న గౌరవంబు వూడి పోవు!

ఎంతయెదిగి యున్న యెన్నాళ్ళుగడిచిన
మంచి మాత్రమేను మదిన యుంచు
సకల సంతుసాధు సంభాణ లనువిన్న
నిర్మలంబు మనసు నిశ్చ లంబు!

అక్కరకిల రాని యాత్మీయ బంధువుల్
ఉన్ననేమి వారు వూడి తేమి?
కొరకరాని కొయ్య కుదురు గావున్నను
ఫలితమేమిలేదు పరగ జూడ!?

జ్ఞానియెపుడు చూడ గంభీరముగనుండు
చెడు మాటలాడ చింత పడదు
మనుషులందుతాను మనిషిగాకన్పించు
అంతరంగ మెరుగ యాత్మ విభుడు!

–డాక్టర్ గన్నోజు
శ్రీనివాసాచార్య
8555899493,

పుస్తక సమీక్ష

బాలలకు మధురానుభూతినిచ్చే ద్రాక్షగుత్తులు బాలగేయాలు



హితేన సహితం సాహిత్యం అన్నారు పండితులు. భాష ఏర్పడిన తర్వాత తెలివితేటలలో భావాలను కళాత్మకంగా వెలువరించారు. దీనినే సాహిత్యం అంటున్నాము. సాహిత్యం మొదట వాగ్రూపంగా వెలువడగా లిపి ఏర్పడిన తర్వాత మౌఖి క, లిఖిత సాహిత్యం ఏర్పడ్డాయి.

బాల సాహిత్యమంటే పిల్లల ప్రయోజనం కోసం వారి విద్య, విజ్ఞానాల అభివృద్ధి కోసం, వినోదం కోసం, అనుభవజ్ఞులైన కవులు, రచయితలు రాసిన పుస్తకాలు, పిల్లలు తమ కోసం రాసుకున్న తేనే వ్నుక్కల వంటి చిలుక పలుకులు కూడా అంటారు మలయశ్రీ గారు.

శిశువు జన్మించినది మొదలు బాల్యదశ వీడే వరకు కూడా వారి మనస్సుకు రంజకంగా ఉండేది బాల వాఙ్మయం అని చింత దీక్షితులు అన్నారు.

బాల సాహిత్యం ప్రాచీనం నుండి కనబడుతుంది. ఇందులో వివిధ ప్రక్రియలున్నాయి. కథ, గేయం, నవల, మొదలగునవి. ద్రాక్షగుత్తులు పుస్తకం గేయ ప్రక్రియకు సంబందించినది. డా.. కందేపి రాణిప్రసాద్ గారు పిల్లల కోసం పాడు కోవడానికి వీలుగా చక్కగా గేయాలు రాశారు. తెలంగాణలో గేయమును, పాటను ఒకే విధంగా పిలుస్తారు. "పాడుకోవడానికి వీలుగా మాత్ర ఛందస్సులో లయబద్ధంగా ఉండేది గేయము.

ద్రాక్షగుత్తులు పుస్తకం వైపు నడిస్తే కందేపి రాణిప్రసాద్ గారు చక్కని గేయాలు రాసి అందంగా పుస్తకం రూపొందించింది. కవరుపేజీపై ద్రాక్షగుత్తుల చెట్టుకు ద్రాక్షగుత్తులు ఉండగా వాటిని పిల్లలు ఆనందంతో, సరదాగా తెంపుతున్న చిత్రం వేశారు. పిల్లలను ఆకట్టుకుంటుంది. ఈ పుస్తకం స్పాన్సిక్ ప్రచురణలు సంస్థ ప్రచురించింది. డాక్టర్ శ్రీనివాస్ ముర్కిగారు ముందు మాట అందించారు. ఇందులో 70 బాలగేయాలున్నాయి. చుక్కల చిత్రాలను గేయాలకు తగ్గట్టుగా చిత్రించారు.

'ద్రాక్షగుత్తులు' గేయముతో ప్రారంభం కాగా ద్రాక్షగుత్తులు తీయగా ఉంటాయని, గుండ్రంగా ఉంటాయని, గటుక్కున మింగవచ్చని తెల్పారు.

"ద్రాక్షగుత్తులోయ్ ! ద్రాక్షగుత్తులు
నల్ల ద్రాక్షగుత్తులు ! తెల్ల ద్రాక్షగుత్తులు
పుల్ల ద్రాక్షగుత్తులు ! తీపి ద్రాక్షగుత్తులు !.... అంటూనే...

చటుక్కున నోట్లో పండ్లు
గటుక్కున మింగే ద్రాక్షలు"
అంటూ ముగుస్తుంది.

'రంగులు' గేయంలో పిల్లకు అనేక రంగులు నీలం రంగు, ఆకుపచ్చ రంగు, పసుపు , ఎరుపు, తెలుపు, నలుపు రంగులు తెల్పారు. విజ్ఞాన దాయకంగా ఉంది.

"నీలం రంగూ నీలం రంగూ
నువ్వెక్కడ?
అందని ఆకాశంలో నేనే
సముద్రపు నీటిలో నేనే
రాసే పెన్ను సిరాలో నేనే "
అంటూ సాగుతుంది.

'గాలిపటం' గేయంలో పెసరు, చీపురు పుల్లలు, అన్నము మెతుకులు మొదలగు వాటితో తయారు చేయవచ్చని గాలిలో ఎగురుతుందని తెల్పారు. సంతోషం కలుగునన్నారు.

" ఒక పాతదైన పేపరు
రెండు చీపురు పుల్లలు
కాసిని అన్నం మెతుకులు
కొంచెం తోక అతికిస్తే
అందచందాల గాలిపటం"
అంటూనే...

పిల్లల కళ్ళలో సంతోషాలు పూయించే

మెరుపుల గాలిపటం !" అంటూ ముగుస్తుంది.

'పెరుగు' గేయంలో కమ్మగా ఉంటుందని, సల్లకుపయోగపడుతుందని, చల్లదనానికి, చర్మనునుపుకు ఉపయోగపడుతుందని పెరుగు లాభాలు పిల్లలకు తెల్పారు.

"పెరుగమ్మా పెరుగు
పులుపెక్కని పెరుగు
తియ్యనైన పెరుగు
కమ్మనైన పెరుగు
పెరుగు రోజు తినండి పాపలూ
పెరుగుతారు పొడుగ్గా బాలలూ
!" అంటూ ముగుస్తుంది.

'జోకరు' గేయంలో పిల్లలకు జోకరంటే చాలా ఇష్టపడుతారని, నవ్వుతారని, బాధలు తొలిగి పోతాయని, నవ్వు ద్వారా జబ్బులు తొలిగి పోతాయని, చక్కని సందేశాన్ని చ్చారు.

"జోకరు వచ్చేశాడండి పిల్లలూ
జోకులు తెచ్చేశాడండి పిల్లలూ"
అంటూనే.....
వత్తిళ్ళు పెట్టని స్కూళ్ళ కోసం
వెతుకుదాం పదండి పిల్లలూ!
మానసిక జబ్బులిచ్చే స్కూళ్ళను
మట్టిలో పాతేద్దాం రండి
పిల్లలూ!"... అంటూ ముగుస్తుంది.

'వేపాకు' గేయంలో వేదలనాటిదని, కాయలు ఎరుపుగా ఉపయోగపడుతాయని, వేపాకులు కిటకనాశియని, చల్లని నీడనిస్తుందని పిల్లలకు చక్కని విషయాలు బోధించారు. ఈ గేయం విజ్ఞానదాయకంగా ఉంది.

"వేపచెట్టు వేదాలనాటి చెట్టు
వేపచెట్టు వేలాది పూలచెట్టు
.....
వేపచెట్టు ఇస్తుంది కమ్మనైన గాలి
వేపచెట్టు ఇస్తుంది చల్లనైన నీడ"
అంటూ సాగింది.

'గాంధీ తాత' గేయములో సత్యము, సహనము, శాంతము, సఖ్యము కలిగి ఉన్నాడని హింసా మార్గము బోధించాడని, సోదరుల్లా బతకాలని తెల్పాడని ఆదర్శ జీవితం తెల్పారు.

"గాంధీ తాతకు జేజేలు
గాంధీ బాటకు జేజేలు
....
హింసా మార్గం వద్దన్నాడు
అహింసయే ముద్దన్నాడు.

ఇందులో ఆకాశం, ఏనుగు, చిట్టి చిలుక, కన్నయ్య, పెంగ్విన్ లు, బొమ్మలు, తాబేలు, చినుకు, కథ, పుస్తకాలోయ్, నేరేడుపళ్ళు, చింత పండు, బోనాలు మొ... గేయాలెన్నో భాగున్నాయి.

డా.. కందేపి రాణిప్రసాద్ గారు "పూలతోట" పిల్లల పుస్తకంలో మొదలుకుని 40కి పైగా పుస్తకాలు రాశారు. బాలసాహిత్యంలో రచనలు చేయడమే గాకుండా " బాల సాహిత్యంలో సైన్స్" అణు అంశం పై కాకతీయ యూనివర్సిటీ లో పరిశోధన చేశారు. అనేక సదస్సులో, శిక్షణ కార్యశాలల్లో ప్రసంగించారు.

ద్రాక్షగుత్తులు బాలల గేయాలు పిల్లలనే కాకుండా పెద్దలను అలరిస్తాము. పిల్లలకు విజ్ఞానాన్ని వినోదాన్నందించి వికాసం కలిగిస్తాయని ఆశిస్తూ....బాలసాహిత్యం వర్ధిల్లాలి.

ప్రతులకు:
–డా॥కందేపి
రాణీప్రసాద్
9866160378

–డాక్టర్ వాసరవేణి పర్శరాములు,
9492193437.

మట్టి రుచి ఏమిటో..

చెట్టు వేరునడుగు !
మన్ను సువాసనేమిటో..
కొమ్మ రెమ్మ పూలనడుగు !
మట్టి మహత్యమేమిటో..
మొలకెత్తిన విత్తనాన్నడుగు !
మట్టి ప్రేమేమిటో..
సాగు రైతునడుగు !
మట్టి స్నేహమహత్యమేమి..
సాగు నీటి చుక్కలనడుగు !
మట్టి అందమేమిటో..
కొమ్మ చివరి పువ్వునడుగు !
మట్టి త్యాగమేమిటో..
తల్లి భూమాతనడుగు !
మట్టి మంచితనమేమిటో..
చాలనం చేస్తున్న కాళ్లనడుగు !
నిర్జీవ మట్టి సత్తువేమిటో..
దిగుబడి రాసులనడుడు !
మట్టి మర్యాదను కాపాడితేనే..
ప్రాణి కోటి మనుగడకు గొడుగు !
మట్టిలో కలుస్తామని తెలిసినా..
మట్టి కాళ్లను కడుక్కుంటాం !

–డా॥బుర్ర
మధుసూదన్ రెడ్డి
9949700037

అమ్మా.. ఏమని చెప్పను.!

దేవతకు ప్రతిరూపమై
అనుబంధాల మమేకమై
మా ఇంటి దీపమై
ప్రగతి పథానికి
బాటలు వేసే జ్యోతివై
ప్రగతి రథానికి మూలస్తంభమై
రాబోయే తరానికి ఆశాజ్యోతివై
బంగరు బాట కోసం
భవితకు దీపమై
బాధను దిగమింగుతూ
రేపటి భవిష్యత్తుకు
క్రాంతి కిరణమై
జీవితం బిడ్డల కొరకే
అంకితం చేస్తున్న.. అమ్మా
మీ బ్రతుకు ఆదర్శమయం
బ్రతుకంతా.. సంఘానికి సమాజానికి..
కుటుంబానికే.. అంకితం చేస్తున్న
ఏమని చెప్పను .. మీ గురించి
మీ త్యాగం .. అజరామరం
విశ్వం ఉన్నంతవరకు
మీ కీర్తి ..శాశ్వతం !!

–సునీత బండారు
9440671530

పుస్తక సమీక్ష

రాతలన్ని రైతుల గురించే..





తెలంగాణ ఉద్యమ పురిటి గడ్డ సిద్దిపేట కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామునిపట్లకు చెందిన భైతి దుర్గయ్య వృత్తి రీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు. ప్రవృత్తి గా రచనా వ్యాసంగం కొనసాగిస్తున్న దుర్గయ్య రచనల్లో అధిక శాతం రైతుల గురించే ?

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉరకలేస్తున్న సమయంలోనే ఆయన అప్పటి రైతుల పరిస్థితి గురించి వ్రాసిన "వెన్ను విరిగిన వెన్నెముకలు" వ్యాసం ఎంతో మందిని ప్రభావితం చేసింది. పత్రిమిల్లులో ఒక రోజు,రైతులంటే అందరికి అలుసే లాంటి వ్యాసాల ద్వారా రైతు సమస్యలకు అక్షర రూపం కల్పించారు.

తన మొదటి కవిత కూడా రైతుల నేపథ్యంలో వ్రాయడం జరిగింది. అది ''అన్నదాతల ఆర్తనాదము" నేటి నిజం పత్రికలో ప్రచురితమైనది. రైతులకు ధైర్యాన్ని కలిగించే విధంగా "రైతన్న, ఒక్క క్షణం"అంటూ తన కలం ద్వారా మద్దతు నిచ్చారు. వ్యాసాలు, కవితలు కాకుండా కథలు కూడా రైతుల గురించే వ్రాయడం విశేషము. తాను వ్రాయడమే కాకుండా, తన విద్యార్థులతో అనేక కథలు వ్రాయించాడు. అందులోను రైతు కథా అంశానికి సంబంధినవే ఎక్కువ.

ఇక తాను వ్రాసిన పుస్తకాల పేర్లు కూడా వ్యవసాయ రంగానికి చెందినవే.2014 లో అక్షర సేద్యం, 2017లో అలుకు మొలకలు (ప్రపంచ తెలుగు మహా సభల వేదిక పై అవిష్కరించబడింది), 2021లో ఆరుగాలం పంట, 2023లో దాపటెద్దు. సాహితి ప్రక్రియ ఏదైనా తన రచనల్లో అధిక ప్రాధాన్యత రైతుల సామాజిక పరిస్థితుల గురించే వ్రాయడం భైతి దుర్గయ్య కు మొదటి నుండే అలవడింది. తాను పుట్టి పెరిగిన ప్రదేశం,మట్టి పరిమళాలు, పల్లెటూరి వాతావరణం, రైతు జీవనంతో ఉన్నటువంటి అనుబంధము కారణంగానే తన రచనల్లో రైతుల ప్రస్తావన అధికమని అతని నమ్మకం.



–వేల్పుల రాజు
9701933704

దాహం తీర్చండి

మనం మనుషులం
దాహం ఎస్తే ఎన్నో మార్గాలు
ఉన్నాయి
మినరల్ వాటర్ నుంచి
ఫ్రీజ్ వాటర్ వరకు
చివరకు కుండ వాటర్
అయిన సేవిస్తాం
మన చుట్టూ ఉన్న
మూగజీవాలు
పక్షులు,కుక్కలు
పిట్టలు దాహం కు
అల్లాడుతాయి
వృదాచేసే నీరును
ఇంటి ముందు ఉంచండి
వాటి ప్రాణాలు నిలపండి
సర్వప్రాణులందు దేవుడున్నాడు
వాటి భూతదయ చూపడం
ఆత్మలోని పరమాత్మను
దర్శించడం
నీరు తాగండి తాగించండి

–వి.శేషారావు
9440408080

అమ్మకు శత కోటి వందనాలు

అమ్మే నా దైవం
అమ్మకు శతకోటి వందనాలు
అమ్మను మించిన ప్రేమ
మరొకటి లేదు
అవనిలో దైవం లాంటి అమ్మ.

అమ్మ ఒడిలోనే మన భాష
ప్రపంచానికి పరిచయం చేసేది అమ్మ
అమ్మ ను మించిన దైవం లేదు
ఆత్మ గాళ్ళు అమ్మ.

అనురాగం ఆప్యాయత పంచే అమ్మ
అమ్మ కు గుండెల్లో గుడి కట్టాలి
అమ్మది ఆకాశమంతా ప్రేమ
సృష్టి కి అమ్మ మూలం

అమ్మ ఎన్ని జన్మలెత్తినా
నీ ఋణం తీర్చలేను
ఒతల్లి నీజోల పాటే మధురం
అవనిలో
అమ్మ ప్రేమే గొప్పది!!

–దేవులపల్లి రమేశ్
9963701294

ప్రసాదం (కథ)

ఇంట్లో గుమ గుమలాడే వేడి ఉప్మా చేసి పెట్టింది అమ్మ. లొట్టలేస్తూ నోరు మెదపకుండా తింటున్నారు రవి,రమ్య ఇద్దరూ. వారు ఏది కోరితే అది చేసి పెట్టాల్సిందే లేకపోతే కనీసం ముట్టను కూడా ముట్టరు. ఈ విషయంలో సుజాతమ్మకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు. పిల్లలకు ఎంత చెప్పినా, ఎలా చెప్పినా వినటం లేదు. సరైన సమయంలో ఎలాగైనా వారికి పరిస్థితి అర్థం ఐయ్యేటట్లు చెప్పి సమయానికి తగినట్లుగా నడచుకోవడం నేర్పించాలనుకొన్నది.

ఒక రోజు సుజాతమ్మ పిల్లలతో కలసి వాళ్ళ అమ్మ ఇంటికి వెళ్ళింది. ఆ ఊర్లో అందరూ చాలా ధనికులే ,వారు ఏది కావాలంటే అది చేసుకొని తినగలిగే స్థోమత ఉన్నవారే.అదే ఊర్లో గంగమ్మ జాతర జరుగుతోంది. అందరూ అక్కడికి చేరుకుని తలా ఒక పని చేస్తూ అమ్మవారికి మొక్కులు తీర్చుకొంటున్నారు. ఆ జాతరలో అందరూ ఒకే మాట పైన ఉంటారు. జంతుబలులు చేయకూడదు అనేది మొదటిది. రెండోది అమ్మకు ఇష్టమైన అంబలిని ఆ రోజంతా తినాలి అనేది రెండో నియమం.

కానీ రవికి, రమ్యకు ఇద్దరికీ అది తినటం ఇష్టం లేదు. వేరే చేసి పెట్టమనో వాళ్ళ అమ్మను తెగ ఇబ్బంది పడుతున్నారు.ఇది గమనించిన సిద్ధమ్మవ్వ వాళ్ళిద్దరినీ పిలిచి ఒక ఇంటికి తీసుకెళ్లింది."చూడండమ్మ వీళ్ళు మీరు ఇప్పుడు వద్దు అనే పదార్థాన్ని ప్రతిరోజూ తింటారు. ఇది వీళ్లకు అసలైన ప్రసాదం. మనం ఒక రోజు కూడా తినలేక పోతే ఎలా? దీన్ని పొందటానికి వారి ఇంటిలో అందరూ కష్ట పడతారు తెలుసా?'' అంటూ వాళ్ళను ఇంటికి చేర్చింది. అప్పటి నుండి అమ్మ ఏది చేసి పెట్టినా వద్దు అనకుండా తినడం అలవాటు చేసున్నారు.

–సింగంపల్లి శేష సాయి కుమార్
8639635907

లక్ష్యం

రాళ్ళు విసిరితే
పూలుగా స్వీకరించు
నీ మార్గం
సుగమమవుతుంది.

విమర్శలు చేస్తే
సద్వినియోగం తీసుకో
నీ మస్తిష్కం
పదును తీరుతుంది.

ముళ్ళతో గుచ్చితే
పూల గుచ్చంగా మలుచుకో
నీ సంకల్పం
నెరవేరుతుంది.

రాళ్ళున్నాయని
బియ్యాన్ని పడేస్తావా ?
ముళ్ళున్నాయని
రోజాలను వదిలేస్తావా ?
జీవితం కూడా అంతే!
విచక్షణతో పోరాడుతూ
విజయ బావుటా ఎగరేయడమే
నీ ముందున్న లక్ష్యం!

–కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791238

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న

'బుధవారం బాద్షా'

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

పోటీ ఫలితాలు

(ప్రథమ)

నిర్వహణ:
శ్రీమతి సత్య నీలిమ

మధురానుభూతుల సరిగమల

గ్రీష్మతాపంతో అలసిన మేనిని
సేదదీర్చే తొలకరి చినుకులు...
వళ్ళంత తుళ్ళింత అయ్యేలా!
తొలకరి చినుకులు తాకగనే...
మృత్తికలోని సూక్ష్మజీవులతో
కలిసి ఎగసే సుగంధ పరిమళం!
చినుకుల చిత్తడి కాలువలలో
కాగితపు పడవల ప్రయాణం...
చిన్నారులు చేసే ఆనందతాండవం!
తొలకరి చినుకులు కురవగనే
పుడమి పుత్రుని పరవశం...

(ద్వితీయ)

ఏరువాక సంబరం ఆరంభం!
తొలకరి చినుకుల చిటపటలు
చలిగాలుల గిలిగింతల గుసగుసలు
మధురమైన అనుభూతుల సరిగమలు!
వేసవి వేడిమితో...
ఊపిరాడని ఉక్కపోతతో...
స్వేదం తెచ్చిన నీరసంతో...
అలసిసొలసిన దేహానికి...
తొలకరి వానజల్లు తాకినవేళ...
మనసు పురివిప్పిన నెమలే!!!.

–చంద్రకళ.దీకొండ

తొలకరి పిలుపులు.

రోళ్ళు కరిగే రోహిణీ కార్తెలో తలడిల్లిన జగతి
తొలకరి జల్లులకు ఉల్లములు జల్లుమన పులకరించగ మేనులు.
తలలూపుతూ తరువమ్ములు
గలగలపారె సెలయేళ్ళగములు.
చిత్తడికి మెత్తబడిన నేలమ్మ తల్లికి మ్రొక్కుతూ
అరకపట్టి దుక్కిప్రారంభించిరి రైతన్నలు .
నెర్రెలైన నేలమ్మతల్లి గర్భాన
ఆకాశపు మబ్బుతునకలు వొందొరులు వొరుసుకుంటూ
జలజలా జాలువార్చిన వాననీటి వీర్యకణాలముత్యాలు
భూమాత గర్భాన చేర దాచుకున్న విత్తులు మోసులెత్తెను
మొక్కులిడుతూ ఆకాశ రాజుకు
చల్లబడిన వాతావరణానికి
స్వాగత గీతాలు పాడెను కోకిలములు కుహూ కుహూ రవాలతో
క్రేంకారాలతో కేకి నాట్యమాడెను
సైయ్యాటలతో తూనీగలూ
కిచకిచలతో పిచుకమ్మలూ తొలకరి పిలుపులతో
నవాంబుధారల తడులతో ఆడిపాడెను లోకమంతా...

–భా బాల భా రతి
9491353544

భగవంతుడు ఎవరికి దగ్గర?

సాధారణంగా మానవులకు ఆపదలొచ్చినప్పుడు దేవున్ని గాడ్, అల్లాహ్, ఈశ్వర్ అని ఇలా గుర్తు చేయడమో నిందించడమో చేస్తారు. అదే తమనుకున్న గొంతెమ్మ కోరికలు నెరవేరుతే మరీ డబ్బు ఖర్చు చేసి తమ తాహత్తుకు మించిన కార్యక్రమా లు చేస్తారు. అంటే అనుకున్నవి జరిగితే ఒకమాదిరి లేదంటే మరో మాదిరి అని అర్థమవుతోంది.

కాని అసలైన భక్తులు ఎలా ఉంటారో ఒకసారి ఈ ఘటనతో తెల్సుకొనే ప్రయత్నం చేద్దాం.

ముల్లోక సంచారియైన నారద మహర్షి విష్ణు లోకానికెళ్ళాడు. "నారాయణ నారాయణ" అంటూ దూరాన్నుండే విష్ణు మూర్తికి నమస్కరించి "స్వామీ! పుస్తకంలో మీరేదో రాస్తున్నట్టున్నారు?" అని అడిగాడు.

"అదా! నన్ను నిత్యం స్మరించే వారి లిస్ట్ తయారు చేస్తున్నాను" అని చెప్పారు విష్ణుమూర్తి.

విష్ణుమూర్తి అలా చెప్పగానే "స్వామీ! ఆ లిస్ట్నొకసారి చూడవచ్చా?" అని అనుమానంగా అడిగాడు నారదుడు.

"ఓ దానికేం చూడు నారదా!" అని చెప్పి ఆ లిస్టును నారదునికిచ్చాడు స్వామి.

ఆ లిస్ట్ చూసి వెంటనే సంబరపడిపోయాడు నారదుడు.

ఎందుకంటే ఆ లిస్టులో మొదట తనపేరే ఉంది. అలాగే లిస్ట్ ఆసాంతం వెతికినా ఆంజనేయుని పెరెక్కడా కనిపించలేదు. ఇది గమనించి భగవంతుని దృష్టిలో నేనే గొప్ప అనుకొంటూ నారదుడు లోలోన తబ్బిబ్బౌతూ విష్ణుమూర్తికి ధన్యవాదాలు చెప్పి అక్కడినుండి నేరుగా ఆంజనేయుని దగ్గరికెళ్లాడు.

ఆంజనేయుడీ దగ్గరికెళ్లే సరికి అక్కడ ఓ చెట్టు నీడన శ్రీరామనామ స్మరణతో గంతులేస్తూ లీనమై ఉన్న ఆంజనేయుడు కనిపించాడు. ఇది గమనించిన నారదుడు 'ఆంజనేయా! అనునిత్యం రామస్మరణలో అదే భగవంతుని స్మరణలో ఉంటావు కదా! ఆ భగవంతుని దగ్గరున్న భక్తుల లిస్టులో నీ పేరే లేదు.

ఎన్నాళ్ళని ఇలా రామ స్మరణతో కీర్తిస్తావు చాలు చాలు" అన్నాడు కాస్త ఎగతాళి ధోరణితో

నారదుని ఓర్పులేని మాటలకు ఉద్రేకపడక ప్రశాంతంగా జవాబిస్తూ "నారద మహర్షి! భగవంతుణ్ణి కొలిచే లిస్ట్లో పేరుండటానికి నేనే కీర్తన చేయడంలేదు. కేవలం ఆదేవ దేవుని హృదయంలోఉంటే చాలు'' అని నిక్కచ్చిగా మొఖం మీద గుద్దినట్టుగా చెప్పి తిరిగి శ్రీరామ కీర్తనలో మునిగిపోయాడు. ఆంజనేయ స్వామి.

సామాన్యంగా ప్రతి వారు తమకు సహాయ సహకారాలు అందించిన వారిని, కోరిన కోర్కెలను తీర్చిన వారిని పొగడకుండా ఎవ్వరూ ఉండరు. అలాగే తమకు సహకరించిన వారిని కూడా తెగడకుండా ఉండలేరు.

కాని అసలైన స్థిత ప్రజ్ఞత గలవారు, సహకరించినా లేకపోయినా ఎప్పుడూ వారిని కీర్తిస్తూనే ఉంటారు ఆంజనేయుని వలే.

ఇక ఆంజనేయుని జవాబు విన్న కలహ ప్రియుడు నారదుడు హుటాహుటిన మళ్ళీ విష్ణుమూర్తి వద్దకెళ్లి "నారాయణ నారాయణ" అని పలకరిస్తూ "స్వామీ! ఇంకా ఒడవలేదా ఆ లిస్ట్ రాయటం" అని వినయంగా" అడిగాడు.

దానికి జవాబుగా "నారదా!ఇది ఆ లిస్ట్ కాదు..." అన్నాడు విష్ణుమూర్తి.

స్వామి మాట పూర్తవక ముందే ''మరి ఇదే లిస్టుస్వామీ?'' అని అడిగాడు, అనుమానంతో..

"ఇదీ నేను తలుచుకునే వారి పేర్లున్న లిస్ట్" అన్నాడు స్వామి.

'అంటే ఇదొకటున్నదా స్వామీ!.." అంటూనే "స్వామీ!ఆ లిస్టును నేను చూడొచ్చా..." అని అనుమానంతో అడుగుతుంటే..

"ఓ చూడవచ్చు" అని చెప్తూ తాను వ్రాసిన ఆ లిస్టు నారదునికిచ్చాడు స్వామి.

అది చూసి ఆశ్చర్యపోయాడు నారదుడు. అందులో మొదటి పేరు ఆంజనేయుడుదేఉంది.

ఆశ్చర్యపోయిన నారదున్ని చూసి "నారదా! స్వామినీ నీవు చూశావా అనికాదు, నిన్ను స్వామి చూశారా అన్నది ముఖ్యం" అని చెప్పాడు విష్ణుమూర్తి.

నీతి: ఏ పనులైనా మనం దేవుని (యజమాని) దృష్టిలో పడటానికి చేయకూడదు.

ఆ దేవుడే (యజమాని) మనను దృష్టిలో ఉంచుకునే పనులు మాత్రమే చేయాలి అటువంటి వారికే దేవుడు దగ్గరవుతాడని తెలుసుకోవాలి.

–దారం గంగాధర్
సెల్:9848384777

పుస్తక సమీక్ష

కవి 'నమిలకొండ వారి మేల్కొలుపు కవితా, పద సాహిత్యం



కవి, నమిలకొండ నాగేశ్వరావు, 'కలం కన్నీళ్లు', ' మట్టిసౌరు', 'భారతమ్మ పదాలు' పాఠకాదారణ పొందినట్టుగానే 'అమ్మకు అభిషేకం' సులభశైలిలో ఆకట్టుకుంటోంది. 'అమ్మ నుడి మరుపెరుగని ఇరుముడి' అంటూ ' 'మమతల వేద "అమ్మ ఒడి" అంటారు 'వంద నం'లో స్త్రీ మూర్తులను నడుం బిగించి కదనానికి కదలమని విప్లవించమని ఐక్యంగా నవస్త్రీ

ఇప్పుడు ఆమె వెంటా..!

ప్రతిరాత్రి ఏదో ఎవరినో ఉరివేసినట్లు
కళ్ల అంచులు దాటుతూ దృశ్యం
వెంటాడుతుంది
బహుశా వాడు సూర్యుడు ఏమో!

పచ్చి అబద్ధం! పచ్చని పైరుల మీద
ఎద అంతా విప్పుకోని..
ఎర్ర ఎర్ర చల్లటి ముద్దులు
భూమి నుదుట
ఉదయ సూర్య సంతకం అవుతున్నప్పుడు,
ఒక దృశ్యం కళ్ల ఊసుల్ని తూడుపుతుంది–
సత్యం అంతే..నిజం అంతే..!
చరిత రక్తసిక్త గాయాల్ని తుడుచుకుంటుంది!
'తులసి చందు' నీడవెంటా నిజం అంతా
ఒక వాన ప్రభావం అవుతుంది!
చరిత ఎప్పుడు సత్యం చాయల్ని
వసంత మేఘాలను చేసుకుంటుంది
ఇప్పుడు ఆమె వెంటా..!

–జనజ్వాల
సెల్: 9949163770

ఓ యువకుడా

మంచి కోసం మమత కోసం
బాగు కోసం బాధ విముక్తి కోసం
నీ జ్ఞానం ఆయుధం కావాలి.

మన పల్లెల వృద్ధి కొరకు
మన ఇంటి వెలుగు కొరకు
కష్టాలూతీరేందుకు
విజయాలు చేరేందుకు
నీ ధైర్యం పట్టుదలతో
మెరిసిపోవాలి.

జీవితాన్ని ఒకసారి నువ్వే చూసుకో....
ఏ వైపు నీ గమనమో బేరీజు వేసుకో...

మత్తు ముందు చిత్తుగా ఓడుతున్నదెవరు
ప్రమాదాల అంచున నిలబడుతుందెవరు.

కన్నవారి కన్నీళ్ళకు కారకులెవరు
చేతులారా
మన భవితను కాల్చుకునేదెవరు ?

చదువు ఎటూ పోతున్నది పెద్దల మాటేమయ్యింది
మన ఇంటి సంస్కృతులు గౌరవ మర్యాదలేవి

నోటి నుంచి మంచి మాట ఎందుకు రావట్లేదు బూతులే
నాలుక నిండా ఎందుకు నిండింది నేడు

అలక్ష్యం ప్రతి పనిలో బలాదూర్ తిరుగుడేనా
వ్యాయామం ఓ యువకుడా మరిచిపోయావా,

తల్లిదండ్రుల ఆరోగ్యం తల్లిదండ్రుల ఆశయాలు సమాజాన
నిలబడేటి మంచి లక్ష్య గమనాలు ఏమైపోయాయి
ఎందుకు కరువయ్యాయి ?
అన్ని మత్తులకు నువ్వు ప్రయోగానివా
చెడు మార్గాలన్నీ నీకు చేరువైనయా

బాధ్యతనూ మరిచావా భారంగా తలిచావా
శారీరక శక్తి నీది బలహీనమవుతుందా
మత్తుల్లో మునిగిపోయి రోగ నిలయ మవుతుందా

తల్లిదండ్రులమాట నీకు భరించలేని దయ్యిందా
ఏ మో హం చుట్టుకుంది నేడు నిన్ను
నిజం తెలుసుకో యువత. క్రమశిక్షణ పెంచుకో
బలాదూర్ జీవితంలో వెలుగేది రాబోదు

నిర్లక్ష్యం మానేసి భవితబాట మలుచుకో
ఆశయాలు సాధించగా పట్టుదలను పెంచుకో
యువత శక్తి దేశ శక్తి చైతన్యం
ప్రతి అడుగున
పెంచుకుంటు సాగిపో.

–సిరిసిల్లా గఫూర్ శిక్షక్
9849062038

కవి వారం

ఎవరం మేము ఎవరం
వారం వారం కలుసుకునే వారం
సాహితి క్షేత్రంలో అక్షరాలను అలికి
పదాలుగా ప్రాణం పోసి
యతి ప్రాసల బంధం వేసి
కావ్యాలు కథలు గ్రంథాల పంటలు
పండించే వారం
రవి వలె సమాజాన్ని నిద్ర లేపే వారం
సోముని వెన్నెల హాయినిచ్చే వారం
ప్రకృతిని సమస్త విశ్వాన్ని
కార్య క్షేత్రం చేసుకునే వారం
భూత భవిష్యత్ వర్తమానాలను కళ్ళకు కట్టి
సుఖ దుఃఖాలకు దివ్య ఔషధం పంచే వారం
రవి కాంచని చోటు కాంచే వారం
కాలానికి చమత్కాలం చూపించే వారం
జూమ్ మీటింగులలో కవి సమ్మేళనంలో
వారం వారం పాల్గొనే వారం
మమ్ము మేము తీర్చిదిద్దుకునే వారం
పత్రికల్లో సాహితీ పేజీలు వెతికే వారం
సోమవారం మాకు వరం!

కవులను కలప.డమ్డ్
(కవి వారం పుస్తకావిష్కరణ
13/5/2023,
రవీంద్ర
భారతిలోపురస్కరించుకుని)

–పి.బక్కారెడ్డి
9705315250

మనసులోని మర్మం

మనిషి పైకెంత మహోన్నతుడో
ఊసరవెల్లిలాంటి సింగారన్నద్దుకుని
మనసలోని మాయమర్మాలు సంధర్భానికనుగుణంగా
ఔబయటెడుతూ బతుకీడుస్తున్న భయంకరుడు.

నేటిమానవుడు మాటలలో మాయమమకారాన్ని
స్వార్థంతో రంగరించి ప్రదర్శిస్తూ చేతలలోమాత్రం
బహాటంగానే అంటరానితనానికి హద్దుబందులేస్తూ
చిత్తమందు కత్తుల వంతెనతో సుతిమెత్తగా అల్లుకుపోతున్నడు.

కుటిలతనాన్ని తలకెత్తుకుంటున్నడు మాటలెపుడు
మౌనాన్ని కప్పుకుంటాయో
మనసునున్న నిజభావమేమిటో నిలువునా ఆ కళ్ళే నెట్టేస్తాయి
మనిషి స్థాయిని నిరూపిస్తాయి.

మనసు మనిషికి కనిపించని అద్దుగోడేదో మధ్యవర్తిగా విస్తరిస్తుంది
పూటగడిపే మాటలతో పోటిపడితే ఇక అంతే సుమా!

–సి. శేఖర్ (సియస్సార్),
9010480557.

అమ్మ

అమ్మ అమృతం
అమ్మ సృష్టి కారిణీ
మమతల కోవెల
స్థితి, లయ,సృష్టి
మూడు సంగమించిన
రూపమే అమ్మ
అలుపు లేకుండా
కనుపాపలను
కాపాడే కనురెప్పలే
అమ్మ
అమ్మ తర్వాతే దైవం
తల్లిదండ్రులను పూజించుటే
నిజమైన గౌరవం

–వి.శేషారావు
9440408080

ఎవరు నేను?

నేడు ఆధునిక యాంత్రిక జీవితంలో ప్రస్తుతం జనులంతా భౌతిక సంపదపై వ్యామోహం పెంచుకొని, అత్యాశపు కోరికలు పెంచుకొని ,నిరతము సతతమవుతున్న మనుషులకు నాదో చిన్న మాట .మనిషికి శాంతి, తృప్తి కేవలం డబ్బులో మాత్రమే ఉండదు. మనసు సంతృప్తిగా ఉన్నప్పుడు, మనసులో అలజడులు లేనప్పుడు ,జీవితం సుఖమయంగా ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక్కసారి మనమంతా ,మనం ఎవరు ?మన జీవిత సత్యం ఏమిటి? ఒక్కసారి ఆలోచిద్దామా!

భౌతిక జ్ఞానపు నాస్తికుడిగా అలజడుల తో ఉన్నప్పటికన్నా, ఆత్మజ్ఞానం కోసం తపించే ఆస్తికుడిగా ఉన్న అనుభూతి ఎదారిలో నీటి మడుగు చూసినట్లు మనసు ఆనందిస్తుంది

రామాయణ భారత గాథ లను ఆయా పాత్రలను హేతు వాద దృష్టితో అవి మిథ్య, అసత్యమని వాదనల కన్నా, ఆ పాత్రలో మంచిని , వాటి మనో ఔచిత్యాలను మన జీవితాలకు ఆపాదించు కుంటూ.,,,,, నిజంగా ఆచరిస్తే ఎంత బాగుంటుందో..

కోట్ల కోట్ల దీపాలతో దేవుణ్ణి ఆరాధించడం కాదు , నీలో ఒక్క ఆత్మ జ్యోతి వెలిగించు కో, ఆ వెలుగులో నీకు పరమాత్మ జీవిత పరమార్థం రెండూ తెలుస్తాయి.

గుడులు గోపురాలు నదీనదాలు చెట్లు చేమలు రాళ్ళు రప్పలు చుట్టూ తిరగడం కన్నా నీ చుట్టూ నీవు తిరిగితే ,నిత్య సత్యాలు తెలుస్తాయి. నిన్ను నీవు తెలుసుకుంటే దేవుని తెలుసుకున్నట్లే ,నిజానికి దేవుడు మనం కల్పించుకొన్న ఒక నమ్మకం. ఆ నమ్మకాన్ని నిజం చేసుకోవాలంటే, నేను అనే అహాన్ని తొలగించు, నేనెవరు నీవెవరు అని పరిశీలించు ,అప్పుడే దేవుడే జీవుడు, జీవుడే దేవుడు అని తెలుసుకోగలవు. అప్పుడు నీ మనసు కుఆనందమే కాదు, మహానందం , పరమానందాన్ని పొందుతుంది .ఎలాంటి అలజడులు నీ మనసులో కి రానే రావు, ప్రశాంత జీవితానికి ఆధ్యాత్మికత పునాది అవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

మనము పురాణాలలోని పదార్థాలకు ప్రాధాన్యత ఇస్తాము ,కానీ వాటిలోని పరమార్థాన్ని వదిలి వేస్తున్నాము. ఉదాహరణకు ఏ ప్రాంతంలోనైనా రాముడు తపస్సు చేసుకున్నాడంటే ,ఇక ఆ ప్రాంతానికి మహిమ ఉందని, గుంపులు గుంపులుగా ,ఆ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతం గాను, మహిమాన్విత ప్రానీతంగా చేసి, అక్కడ పూజా పునస్కారాలు చేస్తుంటారు .నిజానికి అక్కడ ఆ ప్రాంతంలోని రాతి బొమ్మలకు, స్థలాలకు విలువనిస్తున్నాం, కానీ అసలు ఆ ప్రాంతంలో తపస్సు చేసిన రాముని యొక్క లక్షణాలు, అతని మానవీయ విలువలు ,పితృ వాక్య పాలన,ఏకపత్నీ దీక్ష ,అతని రాజనీతి,ధర్మ పాలన అలాంటివి పరిశీలించం, ఆచరించనీ,అంటే పదార్థాలకు విలువ ఇస్తున్నాం ,కానీ పరమార్థాన్ని వదిలివేస్తున్నాం. నిజమా కాదా!?.

జీవుడు వ్యష్టి,దేవుడు సమిష్టి, వ్యక్తి పవిత్రంగా ఉంటే ,ఆనందంగా ఉంటే సమాజం కూడా పవిత్రంగా ఉంటుంది. ఆనందంగా ఉంటుంది. కనుక వ్యక్తి అహం వీడి, స్వార్థం వీ డి తాను బ్రతుకుతూ, పదిమందిని బ్రతికిస్తూ ఉంటే ,సమాజం కూడా ప్రగతి పథంలో వికసిస్తుంది.

మనిషి జీవితం ప్రశాంతంగా మనుగడ సాగాలంటే ,ముఖ్యంగా మనిషిలో రెండు కారాలను తగ్గించుకోవాలి ,ఒకటి అహంకారం, రెండు మమకారం, ఈ రెండూ తగ్గినప్పుడు ఎలాంటి నమస్య అయినా ,అనుకోకుండా పరిష్కరించబడుతుంది, ముందు నీవు మారు ,నిన్ను నీవు సంస్కరించుకో, అప్పుడు ప్రపంచాన్ని గురించి ఆలోచించు. శాంతికి అశాంతికి ,సుఖానికి దుఃఖానికి ,స్వర్గానికి నరకానికి, మంచికి చెడుకి ,ఆశకు నిరాశకి, ధైర్యానికి భయానికి ,అన్నిటికీ మూలము మనసు .కాబట్టి మనసును అదుపులో పెట్టుకోగలిగితే ,దానికి మించిన ధ్యానం ,యోగం భక్తి ,ముక్తి మరేదీ లేదు .కనుక మనసుని తృప్తి పరుచుకుంటే, జీవితమంతా సంతృప్తితో హాయిగా బ్రతకవచ్చు. అందుకే మన వేదాలలో కొన్ని ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు .ఒకటి 'ప్రజ్ఞానం బ్రహ్మ'అంటే జ్ఞానమే బ్రహ్మ ,నిన్ను నువ్వు తెలుసుకోవడమే ప్రపంచం, నిన్ను నువ్వు తెలుసుకోవడమే దేవుడు ,రెండవది 'తత్వ మసి'అంటే అది నీవే ,నీలోనే అన్నీ ఉన్నాయి ,అంటే నిన్ను నువ్వు తెలుసుకోవడమే వేదతత్వం. మరొక వాక్యం 'అహం బ్రహ్మాస్మి' అంటే నేనే బ్రహ్మని ,నేనే అణువును ,నేనే పరమాణువును ,నేనే బ్రహ్మాండాన్ని నేనే సూక్ష్మాన్ని, నేనే స్థూలాన్ని, అప్పుడు ఆత్మ జీవాత్మ ఒకటేనని తెలుస్తుంది. అలాగే మరొక వాక్యం 'త్వమే వాహనీ' అంటే నీవే నేను, నేనే నీవు, ఇది తెలుసుకున్న తర్వాత మరొక వాక్యం 'అయ మాత్మ బ్రహ్మ' అంటే సకల జీవులలో ఉన్న ఆత్మనినేనే అన్ని జీవులలోనున్న పరమాత్మని నేనే అని అందుకు నేనే సాక్షి అని తెలుసుకోగలుగుతావు. వీటిని తెలుసుకున్న వాడే జ్ఞాని, మహాజ్ఞాని ముని ,మహాముని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



–రాఘవ మాష్టారు కేదారి
6362973252

వర్షపు చినుకై తాకి పో

కాశ్మీరు అందాలన్నీ కండ్లల్లో పెట్టుకొని
సీమ్లా సొగసులన్నీ చెక్కిల్ల పై అద్దుకొని
నయాగార వంపులన్నీ నడుములో ఒంపుకొని
కొప్పులో సన్నజాజి మల్లెలను తురుముకొని
నల్లని త్రాసు లాంటి పొడవైన వాల్జడతో
పట్టు పరికిణిలో ఏంజెల్ లా ఎదురొచ్చి
నా మనసునంతా పొక్కిలి చేసింది.

తన చురుకైన చూపులను విసిరేసి
నా కాళ్ళను కదలకుండా ఖైదీలను చేసింది
తన పలచని చిరనవ్వులను నా వైపు రువ్వి
నా కనురెప్పలకు సంకెళ్ళను వేసింది
మా రెండు పెదవులు కదలకుండానే
మనసులు రెండు మౌనంగా మాట్లాడుకున్నాయి
చూపులు రెండు కలిసిపోయి ఊసులాడుకున్నాయి.

కాలమెంత కఠినమైనదో కనికరం లేకుండా
మధుర క్షణాలకు ఇనుప తెర వేసింది
నిండు జాబిలికి మబ్బులడ్డం వచ్చినట్లు
మా ఇద్దరి మధ్య జన కడలి అడ్డొచ్చి
కవ్వించిన నెరజాన కనుమరుగైంది
కలల పుప్పొడిని వెదజల్లిన కన్యకోసం
అవనిపై నేను బొంగరంలా తిరుగుతున్నాను.

మనసు గది తలుపులను తెరుచుకొని
స్వప్నాల కుసుమాలను పరుచుకున్నాను
ఆశల అగరవత్తులను వెలిగించుకొని
ఊహల వంతెన పై నడుస్తున్నాను
మదినిండా ఉప్పెనలా ఉప్పొంగిన భావాలను
కమ్మనైన కవితలుగా రాస్తున్నాను
అందమైన గుర్తులను నెమరేసుకుంటూ
అద్భుతమైన ప్రేమ కావ్యాన్ని లిఖిస్తున్నాను.

నైరాష్యపు ఉక్కపోతలో నేనుంటే
చిరు గాలిలా వచ్చి పలకరించు
ఊపిరాడని బతుకులో నేనుంటే
ప్రాణవాయువు లా వచ్చి శ్వాసించు
ఎండిన ఎడారి లా నేనుంటే
నువ్వు వర్షపు చినుకై తాకిపో

–తాటిపాముల రమేశ్
7981566031

ఓ చైతన్య నేత్రం ఉండాలి

అవకాశం చేజారిందని
ఆశావాదాన్ని వదలొద్దు
దిగులుపడిపోయి బతుకంతా
శూన్యమని అనుకోవద్దు
చతికిలపడి
మానసికరోగం తెచ్చుకోవద్దు
ఆశ స్థితినుంచి
నిరాశ స్థితిలోకి జారిపోవొద్దు.

కళ్ళముందు ఎన్నో అవకాశాలు
నశించని ఆలోచనలు
కృశించని మనసు ఉంటే చాలు
అన్నీ అనుకూలిస్తాయి
మనల్ని మనం
నిందిస్తూ కూర్చోవద్దు
కదిలిపోయిన అవకాశం
కలిసి వచ్చేలా చేసుకోవాలి.

గతి తప్పి నడువకూడదు
మతి తప్పి ప్రవర్తించకూడదు
వెళ్ళిన తీరాలంబెటి తరలివెళ్ళాలి
చూపించాలి మనయుక్తి
తెప్పించుకోవాలి అనుకూల శక్తి
అన్ని అవకాశాలు మన కోసమే
మన మనస్తత్వం
మన ఆధీనంలో ఉండాలి.

గతాన్ని వదులుకొని
హితాన్ని నిలుపుకొని
వర్తమానంలోనే కదలిపోవాలి
వెతలను వెలివేసి కథలను వదిలేసి
తరలివెళ్లిన
అదృష్టాన్ని తరచి పట్టుకోవాలి
చీకట్లను తరిమేయడానికి
వెలుగులు వస్తాయి
కదిలిపోయిన అవకాశం
కళ్ళలోనే ఉంది.

వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేవి సమస్యలు
నిజమైన జీవితసత్యాన్ని
ఓ తాత్వికత రూపంలో చెప్పేది
పరిణామమార్పులే!!
పరితపనలే!!
ఎవరైనా సానుభూతి చూపిస్తారు
కానీ సానుకూలమైన దారిచూపరు
గుండెకు గాయమైతే
మనసు గోడలు కూలిపోతాయి.
నిత్యం జీవితంలో ఎక్కడో ఒక దగ్గర
ఏదో ఒకటి కోల్పోతున్నాం
నమ్ముకున్న ఆశ, నిరాశ అయితే
ఓ విశాల లోకం కోల్పోయినట్లే!!.

కంటికి రెప్పలా కాపాడుకున్న
నమ్మకం పమ్ము అయితే
జీవితమంతా
శూన్యంగా భావించక
తెగించి చైతన్యంతో సాగితే
మనల్ని ఏ మసక మబ్బులు
అడ్డుకోలేవు
కానీ హృదయ స్పందనలో
ఎక్కడో కొంత విషాద గీతాలు
మొదలవుతాయి.

జరిగిపోయిన కాలంలో
కరిగిపోయిన ఆస్తులెన్నో
శిథిలమైన జీవితాలు ఎన్నెన్నో
ఎంతరాసినా కడుపునిండని ఆశలే
బతుకును సార్థకం చేసేది బాధలే
అప్పుడే సరికొత్త ఆలోచనలో
క్షణంలో మనసులో మొలకెత్తుతాయి
ఓ ఇంద్రజాలకునిగా మారుస్తాయి
నిజమైన ఓ చైతన్య
వికాసనేత్రం తెరుచుకుంటుంది
జారిపోయిన అవకాశాలు
దగ్గరవుతాయి!!.

–అంబటి నారాయణ
9849326801

జంగమ దేవరా.. గంగను విడు

మల్లెపువ్వంత తెల్లని మేనిఛాయ
పుర్రెల దండను వేసుకుని
విభూతి రేఖలు పూసుకుని
త్రిశూల ధారణ చేసుకుని
ప్రక్కన పార్వతి ఉండగా
గల గల నవ్వే గంగను చేపట్టావు.

అలక పూని ఉన్నావో
కినుక వహించుతున్నావో
ప్రచండ భానుడి ప్రతాపానికి
హిమగిరులే కరిగిపోతున్నాయి .

తీష్ణ తాపానికి తాళలేక
చక్కదనాల చల్లనితల్లి గంగను
ఆలింగనం చేసుకున్నావో ..
జంగమ నేను గంగవు నీవంటూ
సరససల్లాపాలలో
తేలిపోతున్నావో
మేము
గ్రీష్మ తాపానికి తాళలేకున్నాము.

ఈశా.. పరమేశా..
భానుడి ధాటి కి
భూలోకమంతా
భగ భగ మంటుంది..
బింకము గా నీవుంటే
తంకము నాపతరమా..
భోళా శంకరా...
విశ్వ శాంతి కోసం
విష తుల్యమైన గరళాన్ని
అమృత తుల్యం గా స్వీకరించావు.
ఆదుకో .. ఆపద్బాంధవా..
జగముల నేలే జంగమ దొర
గంగ ను వీడు
పార్వతి చాలు.

–మంచాల శ్రీలక్ష్మీ (మైత్రి)
9959694948

పుస్తక సమీక్ష

సిరిసిల్లా మానేటి జీవధార -ఎలగొండ రవి కవిత్వం జీవితం పియానో మెట్ల మీద

కవి అంటేనే సృజన కారుడు. కవి తన కవిత్వాన్ని ఆషామాషీగా రాయడు, తాను అనుభవించిన, చూచినవి, కన్నవి, విన్నవి సంగతులను అవగాహన చేసుకొని, ముఖ్యంగా తన జీవితాన్నివడబోస్తూ, గతాన్ని వర్తమానాన్ని కలిపి తనలోని భావాలతో మధించి సరి పోల్చుకొంటూ ఉద్వేగంతో రాస్తాడు. తనను తాను ఆవిష్కరించుకొంటాడు. తన బాధలను, దు:ఖాలను, కన్నీళ్ళను, శోకాలను, కష్ట నష్టాలను, తాను పోగొట్టుకొన్నోళ్ళను, ధిక్కారాలను, విప్లవానుభూతులను, సంతోషాలను, సానుకూల సందర్భాలను చెప్పుకోవడానికి ఒక అక్షర వేదికను సిద్ధపరచుకుంటాడు. కవిత్వం అంటే తీరని ఒక అన్వేషణ,దాహం, ఒక అల్కెమి, తీరని మనో వేదన. కీర్తి కాంక్షల కోసం కాక తన వ్యథలను భాహ్య లోకానికి చెప్పుకోవడానికి కవిత్వం రాస్తారు. సామాజిక స్పృహ, చైతన్యంతో అక్షరాలకు పదును పెట్టి కంసాలిలా పోతపోస్తాడు. భావచిత్రాలను కవిత్వ భూమికలో సారవంతం చేయడానికి కృషీవలు డవుతాడు. అది మార్క్సిజమైనా, ప్రజాస్వామ్యమైనా, ప్రజాహితమైనా, బాల్యంలోకి తొంగి చూసినా, తన తల్లితండ్రులు, చుట్టాలు, సన్నిహితులు, హితుల గూర్చి చెప్పినా, తన చుట్టు పక్కల పరిసరాల గూర్చి తన స్పందనలను, రాజకీయాల పెడ ధోరణులను, పర్యావరణ విధ్వంసాలను, హరితాన్ని, ఆలోచనలను, అనుభూతులను, కోల్పోయిన వారి స్మృతులను కవిత్వమనే ప్రక్రియ ద్వారా సరియైన కొలతలతో రికార్డు చేసుకొని ఇతరులతో పంచుకొంటాడు. తన కవిత్వాన్ని సాధ్యమైనంతగా నీతి నిజాయితీ విలువతో ముడి పెడుతూ, పెన వేసుకొన్న మానవీయ ఆత్మీయతల నందర్భాల్ని వెల్లడించుకోవడానికి దృష్టి సారిస్తాడు. సృజనకారుడిగా తన కవితా ధ్వనిని సరికొత్తగా మనమందు ఉంచుతాడు. అలాంటి కవుల జాబితాలోకి చేరిన వారే సీనియర్ కవి ఎలగొండ రవి గారు. చితికి పోయిన కార్మిక క్షేత్రమైన సిరిసిల్లా చేనేత జీవితం నుండి వచ్చిన కవితా సూర్యుడు ఎలగొండ రవి. సిరిసిల్లాలో పుట్టి, ఆయన రాసిన కవిత్వం చదువుతుంటే ఇలాంటి భావనలే వ్యక్తం అవుతాయి.

ఎలగొండ రవి అయిదు పదులు దాటిన ఉపాధ్యాయుడు, విస్తృతమైన సమిష్టి కుటుంబ నేపథ్యం, చేనేత వృత్తిపై సమగ్ర అవగాహన ఉన్నవిద్యాధికులు. వినయ సంపన్నులు. ఓ యాభై ఏళ్ల కిందటికి వెడితే సిరిసిల్లాలో నారాయణ ప్రింటింగ్ ప్రెస్, కరీంనగర్ లో శ్రీరామా ప్రింటింగ్ ప్రెస్ లు సమాంతరంగా పనిచేస్తుండేడివి. ఇందులో చేతితో అక్షరాలను కంపోజింగ్ చేసి, ఆహ్వాన పత్రాలను, పెళ్ళిపత్రికలను, కరపత్రాలను. రచయితల పుస్తకాలను, ప్రభుత్వ, ప్రయివేట్ కు సంబంధించిన ఆఫీస్ దస్త్రాలను, దరఖాస్తుల పత్రాలను అందంగా సరసమైన ధరల్లో అచ్చొత్తిస్తుండేడివారు. పుస్తకాలను కూడా బైండింగ్ చేస్తుండేడివారు. ఈ కాలంలా అప్పుడు కంప్యూటర్స్, ఇంటర్ నెట్, వాట్సాఫ్ వంటి అధునాతన సదుపాయాలు లేవు. ఆ కాలంలో హ్యాండ్ కంపోజింగ్, టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్. అచ్చుకాగితాలు, లిఖిత పత్రాలు తదితర సౌకర్యాలు ఉండేవి.

సిరిసిల్లా నారాయణ ప్రింటింగ్ ప్రెస్ యజమాని కుటుంబానికి చెందిన వ్యక్తే ఎలగొండ రవిగారు. తన వృత్తిని పదును పెట్టుకోవడానికి ప్రింటింగ్ టెక్నాలాజీలో డిప్లమా చేశారు. సిరిసిల్లా మానేరు రచయితల సంఘం, రాజన్న–సిరిసిల్లా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతల్లో కొనసాగుతున్నారు. ప్రముఖ రచయిత డా.పత్తిపాక మోహన్ తో సిరిసిల్లా పట్టణంలో సాహిత్య కార్యక్రమాల నిర్వహణలో గత మూడు దశాబ్దాల నుండి పాలుపంచుకొంటూ ఉంటున్నారు. ప్రస్తుతం సిరిసిల్లా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ, గత రెండు దశాబ్దాల పై నుండి పిల్లలకు బాల సాహిత్యం, ఇతర సాహిత్య ప్రక్రియల్లో పరిచయం, సాహిత్యంపై దృష్టిని మళ్ళిస్తూ ఆసక్తిని కల్గిస్తున్నారు. సిరిసిల్లా సాహితీ వేత్తలు గరిపల్లి అశోక్, సాహితీ బంధు రంగినేని ట్రస్ట్ చైర్మన్ రంగినేని మోహనరావు, సీనియర్ కవి జూకంటి జగన్నాథం, పెద్దింటి అశోక్ కుమార్, డా.జనపాల శంకరయ్య, డా.కందేపి రాణీ ప్రసాద్, జిందం అశోక్, గెంట్యాల భూమేష్, ఆవునూరి శంకరయ్యలతో సహృదయ సాన్నిహిత్యం ఉంది. ఇటీవల ప్రముఖ సాహితీవేత్త, వదాన్యుడు సిరిసిల్లా తేజం నిజాం వెంకటేశం మృతి చెందినపుడు బాపూ అంటూ అంతిమ నివాళిగా కవిత్వ ప్రవాహమై పొంగి తన కన్నీటిని స్రవించాడు. రాజన్న సిరిసిల్లా జిల్లా కోసం హైదరాబాద్ తెలంగాణా సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర స్వరూపం పుస్తకం తీసుకొని రావడం కోసం ఆ బృందంలో కీలక పాత్రను పోషించారు. రాజన్న సిరిసిల్లా జిల్లా స్థాయిలో రచయితల సంఘం ఏర్పాటు, నిర్మాణం కోసం ప్రత్యేకంగా కృషి చేసిన ముఖ్యులలో రవిది కీలక పాత్రనే. జ్ఞానపీఠి డా.సినారే తొలితరం కథారచయిత కీ.శే. గూడూరి సీతారాంలతో, సిరిసిల్లా సాహితీ సమితి వ్యవస్థాపకులు కీ.శే. దూడం నాంపల్లి గార్లతో ఆత్మీయ సంబంధాలుండేవి.

ఎలగొండ రవిగారు ఇటీవల జీవితం పియానో మెట్ల మీద టైటిల్ గా రాసిన కవిత్వం, సామాన్యుడి జీవితంలోని ఎత్తు పల్లాలను ఆవిష్కరించింది. కష్ట సుఖాల పయనంలో రచయితే కవితల్లో మనకు దర్శనమిస్తుంటాడు. కవిత్వంలో సాంద్రత, భావవ్యక్తీకరణలో కౌశల్యం, మినీగా చెప్పడంలో సరైన అభివ్యక్తిని వినియోగించి కవితా సంకలనానికి చక్కటి అద్దకం రంగులు వేశారు. ఇలా ఈ కవితా సంకలనం పలు ప్రత్యేకతలను సంతరించుకొందని చెప్పవచ్చును. మానేరు వాకిల్లో ముత్యాల ముగ్గుగా నిలిచిన ఈ కవిత్వాన్ని రచయిత రవి తన కన్న తల్లి తండ్రులకు అంకితం ఇచ్చారు. వారి రుణాన్ని, ఇంటి రుణాన్ని కొంతవరకు తీర్చుకోగలిగారు. ఇందులో తన అమ్మ గూర్చి రాసిన కవిత్వం చదివితే కన్నీటి పర్యంతమవుతాం. ఇహ వీరి కవితా సంకలనంలోకి వెడితే, ఇందులో 65 పేజీలలో 45 కవితలున్నాయి. ఇందులో చాలా వరకు సింగిల్ పీజీల్లో, మిగతావి కొన్ని రెండు పేజీల్లో రాసిన కవితలున్నాయి. చాలా వరకు గతంలో, మిగతావి ఇటీవలి కాలం వరకు రాసిన కవిత్వాలని చేర్చారు. ఇందులో 29 సింగిల్



పేజీ కవితలు, 16 రెండు పేజీలలో ఇమిడ్చిన కవితలున్నాయి. ఇందులో రచయిత కవి తన స్వకీయ జీవితానుభవాన్ని, తాను చూసిన కష్ట నష్టాలను, కుటుంబ జీవితంలోని ఎత్తు పల్లాలను, వాడి పోయిన గల్ప్ వలన జీవితాలను ఆవిష్కరించడానికి ప్రయత్నించారు. రవి జీవితమే కవిత్వానికి చిరునామాగా నేను మొదటగా చెప్పినట్లు ఈ కవితా సంకలనం నిలిచిందని చెప్పవచ్చును.

1977లో మానేరు కవుల తొలి సంకలనాలు ఖడ్గధార, సముద్రంలలో ఎలగొండ రవి కవితలు చోటు చేసుకొన్నాయి. ఈ రెంటితో పాటు, స్వర్ణభారతికి బాల భారతి కవితా నీరాజనం వంటి పుస్తకాలు ఎలగొండ రవి తండ్రి గారి నారాయణ ప్రింటింగ్ ప్రెస్ లోనే అచ్చయ్యాయి. ఈ విషయాన్ని ప్రముఖ బాల సాహిత్యకారుడు, మిత్రుడైన డా.పత్తిపాక మోహన్ వీరి కవిత్వానికి ముందు మాటలు రాస్తూ, నాటి సిరిసిల్లా సాహిత్య, సామాజిక వాతావరణాన్ని విపులంగా సమీక్షించారు. ప్రత్యేకంగా కొత్త కవితా సంకలనం తెస్తున్న తమ ఆత్మీయ సమకాలీన మిత్రుడైన ఎలగొండ రవిని సాదరపూర్వకంగా అభినందిస్తూ, సాహిత్య లోకంలోకి స్వాగతించారు. మానేరు అలల మీద కవిత్వంతో చేస్తున్న అక్షర సంతకంగా, మారసం (మానేరు రచయితల సంఘం) 30 ఏళ్ల పండుగ సందర్భంలో రవి కవితా సంకలనం రావడం ఈ ప్రాంత రచయితలందరికీ ఒక ఆత్మీయ సంబురాన్ని కల్గిస్తోందని కితాబు నిచ్చారు. ఒక పున్నమి వెన్నెల సౌరభాల్ని రవి తన కవిత్వానికి అద్దారని డా. పత్తిపాక మోహన్ అభినందించారు.

ఫియానో అంటే ఒక పాశ్చాత్య సంగీత వాయిద్య పరికరం. హార్మనీ లాగా పలుకుతుంది. ఇది నిరివంతుల ఇళ్ళల్లోనే ఒక హోదాగా కనబడుతుంటుంది. దీనికి తార్కాణంగా పాత తెలుగు, హిందీ సినిమాలు చూస్తే, విందుల్లో, ప్రత్యేక కార్యక్రమాలలో ఏ హీరోనో, హీరోయినో ఫియానో వాయిస్తూ పాటలు పాడుతూ కనిపిస్తుంటారు. ఆహ్లాదకర, విషాద సన్నివేశాల్లో ఈ పరికరం ధ్వనులు వినిపిస్తుంటాయి. ఫియానో అంటే రాగాల గని. ఈ విశిష్టమైన వాయిద్యాన్ని టైటిల్‌గా మార్చి జీవితం ఫియానో మెట్లమీద పేరుతో రవి తన కవిత్వ పుస్తకాన్ని అచ్చులోకి తెచ్చారు. టైటిల్ కవిత్వాన్ని విశ్లేషిస్తే .. **జీవితం ఫియానో మెట్ల మీద /స్వార్థమెన్ని సరిగమల్ని/ పలికించాలని చూస్తున్నా/గుండె సవ్వడి స్వేచ్ఛనే కోరుకొంటుందని..** జీవితంలోని తన నిజాయితీ తనాన్ని తూకంగా వేసి చెబుతాడు. రవి కవితల్లో జీవితం, కాలం పదుగు పేకల్లా అల్లుకు పోతాయి, మానేరు లా ప్రవహిస్తూన్నట్లుగా విశేషంగా కనిపిస్తుంది. ముఖచిత్రం వ్యూహాత్మకంగా స్వరధ్వని యంత్రిత పియానో మీటలతో రాగాలను పలుకుతున్నట్లుగా సెట్ చేసి, పాటకులకు ఆసక్తిని కల్గిస్తాడు.

భవిష్యత్తు నిండా/ అమావాస్య చీకట్లు అలుముకుంటున్నా/ నిద్రపోని ఎర్రని కళ్ళు/ రేవులోకి దూసుకుపోతాం/ యుద్ధం చేస్తూనే ఉంటాయని/ చెప్పడంలో కవి జీవిత సోపానాల్ని ఫియానో పరికరం మీద మీటుతూ ఉంటాడు. జీవితాన్ని కొనసాగించడానికి తనదైన రుజు మార్గంగా యుద్ధం చేస్తూనే ఎదుర్కొంటూనన్న ఆకాంక్షను వెలిబుచ్చుతాడు. అందిన, అందని అవకాశాల్లో నిజం కాని స్వప్నాలు ఎన్ని దొర్లిపోయినా, నేటి రా

బహుముఖీన సృజనకారుడు విశాల్ భరద్వాజ్ కవిత్వం

'కవిత్వం అంటే వ్యక్తుల వ్యక్తిగతమయిన భావ వ్యక్తీకరణ మాత్రమే' అట్లా తమని తాము వ్యక్తపరుచుకోవడం ద్వారా కవి ఉపశమనం పొందుతాడు. అందుకే కవిత్వం అన్ని కళా రూపాల్లో ఉత్కృష్ట మయింది అంటారు విశాల్ భరద్వాజ్. ప్రతిభాషకూ తనదయిన ఒక వ్యక్తీకరణ రూపం వుంటుంది అని కూడా అనే విశాల్ సృజన కారుడిగా ఇవ్వాళ భిన్న రంగాల్లో లబ్ధప్రతిష్ఠుడు.



సాధారణంగా సృజన కారులు రెండు రకాలుగా వుంటారు. కళారంగంలో వున్న భిన్న కళారూపాల నుంచి కవిత్వాన్నో, కథల్నో, నవలా రచననో, సంగీతాన్నో, పెయింటింగ్ నో, నాటక రంగాన్నో, బాల సాహిత్యాన్నో సినిమానో తమ వ్యక్తీకరణ మాధ్యమంగా స్వీకరించి జీవితాంతం కృషి చేసి నిలబడతారు, ఇంకో రకం సృజనకారులు తమ కాన్వాస్ ని ఎదో ఒక

రంగానికి పరిమితం చేయకుండా భిన్నమయిన రూపాల్ని స్వీకరించి కృషి చేసి తమ ముద్రని మిగులుస్తారు. సృజనాత్మక రంగం లో తమకంటూ ఒక స్పేస్ ని ఏర్పరుచుకుంటారు. ఎందరినొ ఉత్తేజితుల్ని చేస్తారు. కొత్త దారులు వేసి మరెందరికో తోవచూపుతారు. ఆ క్రమమలో మన దేశ సృజనకారుల విషయానికి వస్తే టాగోర్, సత్యజిత్ రే, గుల్జార్ ఇలా అనేక మంది తమ సృజనాత్మక కాన్వాస్ ని విస్తారంగా పరుచుని భిన్న రంగాల్లో గొప్ప కళారూపాల్ని సృష్టించారు. సృజనకు

రూపంలోకానీ సారం లో కానీ పరిమితులు లేవని నిరూపించారు. గత తరం అందించిన స్ఫూర్తి తో

సరిగ్గా అదేరీతిలో కొత్త తరంలో విశాల్ భరద్వాజ్ అదే కోవకు చెందినవాడు. తను ఫిలిం మేకర్, సంగీత దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయిత,

ప్లే బాక్ సింగర్, నిర్మాత ఇంకా ముఖ్యంగా కవి. విశాల్ భరద్వాజ్ రాసిన 'న్యూడ్'కవితా సంకలనం ఆయన్ని సాహితీ ప్రపంచంలో విలక్షణంగా నిలబెట్టింది.

" తాను మూర్ఖుడు అన్న విషయం తెలుసుకున్న వాడే గొప్ప తెలివయిన వాడు" అని విశ్వసించే విశాల్ రాజకీయ అంశాల పైన స్పందించడం తన జీవితంలో అంతర్భాగమంటారు. నిజానికి మనిషి అన్న ప్రతివాడికి అతడు అంగీకరించినా లేకున్నా తనదయిన రాజకీయ స్వరం వుంటుంది అంటాడు విశాల్ భరద్వాజ్.

ఇవ్వాళ నగరాల్లో నివసించే వాళ్లకు భారతీయ గ్రామీణ జీవితం భాష తెలీదు అంటాడాయన. అసలయిన దేశం అక్కడే వుంది అనికూడా అంటారు విశాల్.

4 ఆగస్ట్ 1965 రోజున పుట్టిన నిజానికి విశాల్ భరద్వాజ్ షికార్ పూర్ అనే గ్రామం నుంచి వచ్చాడు. అప్పుడు " షికార్ పూర్ సే ఆయాహై" అనే వాళ్ళు. అంటే ఆ వూరునుంచి వచ్చిన వాళ్ళు బేవకూఫ్ లని అర్థమని విశాల్ సరదాగా చెబుతాడు. తర్వాత నజియాబాద్ లో ప్రాథమిక విద్యాభ్యాసం చేసాడు. తర్వాత



6-12 తరగతులు మీరట్ నగరం లో సాగింది. అప్పుడు మీరట్ లో మొహల్లా దాదాలు వుండేవాళ్ళు. వీది కోట్లాటలు అధికంగా జరిగేవి. అక్కడి భాష కూడా మీరట్ మాండలీకంలో సాగేది. పల్లెలోనే జీవితాలు సంక్లిష్టంగా ఉంటాయని ఆయన అంటాడు. విశాల్ తల్లి సత్యా భరద్వాజ్ గృహిణి. తండ్రి రాం భరద్వాజ్ షుగర్ కెన్ ఇన్స్పెక్టర్. ఆయన మంచి కవి కూడా, ఆయనకు సినిమాల్లో రాయాలని వుండేది. కొన్ని రాసాడు కూడా.

సినిమాల విషయానికి వస్తే విశాల్ చూసిన మొదటి సినిమా మొఘల్ ఎ ఆజం.

చిన్నప్పటినుండీ అంతర్ముఖీనుడిగా వున్న విశాల్ మొదటినుంచీ క్రికెట్ అంటే ఇష్టంగా పెరిగాడు. క్రికెట్‌లో అండర్ 19లో ఆడాడు. ఇంకాముందుకు ఆడడానికి రెండు సార్లు జరిగిన ప్రేమాదాలు తనని అనర్హుడిగా చేసాయి. మరోసారి విశాల్ తండ్రి చనిపోవడంతో క్రికెట్‌ను తన కారీర్‌గా చేసుకోలేక పోయాడు. క్రికెట్‌లో మనోజ్ ప్రభాకర్, మనిందర్ సింగ్‌లతో స్నేహంగా ఉండేవాడు.

కానీ విశాల్ చిన్నప్పటినుండే సంగీత పరికరాలు మాండొలిన్, బాన్ జో లని వాయించేవాడు,విశాల్ అన్న కూడా మంచి వాయిద్య కారుడే.

విశాల్ మొట్టమొదట తన మిత్రుల గజల్స్ కి హార్మోనియం వాయించడంతో తన కారీర్ మొదలయింది. తర్వాత డిల్లీ లో సంగీత కంపనీ సీబీఎస్‌లో ఉద్యోగం లో చేరాడు. తర్వాత బాంబే లో ముసిక్ కంపోసర్ గా వృత్తిని ఆరంభించాడు. మొదట ప్రచార చిత్రాలకు జింగిల్స్ కి సంగీతం సమకూర్చాడు. తర్వాత క్రమంగా సినిమాలకు మ్యూజిక్ చేయడం మొదలు పెట్టాడు.

విశాల్ భరద్వాజ్ సంగీత దర్శకుడిగా అభయ్,ఫౌజీ, మాచిస్, లాంటి పలు సినిమాలకు పని చేసాడు. వాటిల్లో ఆయన అందించిన నవ్య సంగీత రీతులని అందించాడు. విశాల్ ముఖ్యంగా గుల్జార్ కవిత్వం వ్యక్తిత్వాలతో ప్రభావితం అయ్యాడు. సంగీతకారుడిగా విజయవంతంగా వున్నా రోజుల్లోనే తాను దర్శకత్వం వైపు దృష్టి సారించాడు. ఆయనపైన టరంటినొ, కైస్లోవిస్కి లాంటి దర్శకుల ప్రభావం స్పష్టంగా వుంది.

షబానా ఆజ్మీ విశాల్ కు ఎంతగానో సహకరించింది. 'మఖ్బీ' సినిమాకు ఎలాంటి పారితోషికం లేకుండానే నటించి ప్రోత్సహించింది.

నేటినిజంనేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజం
సాహితీ స్రవంతి
-వారాల ఆనంద్
9440501281

తర్వాత విశాల్ భరద్వాజ్ షేక్స్పియర్ రచన మాక్బెత్ చదవడం తో పాటు దాని ఆధారంగా రూపొందిన కురుసోవా 'త్రోనాఫ్ బ్లడ్' సినిమాని చూసి విపరీతంగా ప్రభావితుడయ్యాడు. తాను కూడా మాక్బెత్ ను 'మక్బూల్' సినిమాగా రూపొందించాడు. తరవాత ఒథెల్లో, హామ్లెట్ ల ఆధారంగా ఆయన రూపొందించిన ఓంకారా , హైదర్ చిత్రాలు ఆయన్ని భారతీయ చలన చిత్ర చరిత్రలో ఉన్నత స్థానంలో నిలుపుతాయి.

అంతే కాదు దర్శకుడిగా తను రూపొందించిన సినిమాలకు మూడు అంతర్జాతీయ అవార్డులు, ఏడు జాతీయ ఫిలిం అవార్డులు అందుకున్నారు. ఇతర చిత్రాలతో పాటు 1960,70,80 దశకాల్లో వచ్చిన సమాంతర చిత్రాల తర్వాత నూతన తరంలో ఎదిగివచ్చిన దర్శకుల్లో విశాల్ కొత్త భావాలతో కొత్త టెక్నిక్ తో నిలబడ్డ నవ్యదర్శకుడు.

ఇట్లా తన వైవిధ్య భరితమయిన సృజన రంగాలతో పాటు విశాల్ భరద్వాజ్ తన కవిత్వ సంకలనం 'న్యూడ్' వెలువరించారు. ఇందులో 25 గజల్స్, దాదాపుగా అంతే సంఖ్యలో కవితలూ (నజ్మ్) వున్నాయి. మొదట ఈ సంకలనానికి విశాల్ 'నేకెడ్' అన్న ఆపేరు పెట్టాడు. ఆ విషయాన్ని గుల్జార్ కు చెప్పగా అదేమీ పేరు బాగాలేదు అన్నాడు గుల్జార్. మారెల అంటే నేకెడ్ దానికి "న్యూడ్" అన్న పేరు సూచించాడు. అట్లా ఆ సంకలనానికి ఆ పేరు ఖరారు అయింది.

విశాల్ కవితల నిండా ప్రేమ ఆర్తి, వేదన వున్నాయి వాటితో పాటు వ్యవస్థమీద ఆయన చేసిన కామెంట్స్ కూడా అదే స్థాయిలో వున్నాయి. సరికొత్త ఇమేజరీలతో భావాలతో సాగే ఆయన కవిత్వం సూటిగా సరళంగా స్పష్టంగా వుంది.

"ఇది బనారస్ కాదు, ఇది ధిల్లీ
ఇక్కడ గంగ వెనక్కి ప్రవహిస్తుంది" అంటాడు అంతేనా

"ఎలుకల ఇంట్లో కాల్చిన రొట్టెలను తినిపిద్దాం
రాజకీయాలు వింతయిన ఎలుకలు" అని కూడా అంటాడు.

గుల్జార్ ని అమితంగా అభిమానించే విశాల్ కవిత్వంలో గాలిబ్ గురించి, ఓషో గురించీ కవితలున్నాయి. మొత్తంమీద గొప్ప భావుకుడయిన కవిగా విశాల్ భరద్వాజ్ తన 'న్యూడ్' సంకలనంతో భారతీయ సాహిత్య ప్రపంచంలో నిలబడ్డాడు. విశాల్ హిందీ కవిత్వాన్ని సుక్రితా పాల్ కుమార్ ఇంగ్లీష్ లోకి అంతే ప్రతిభావంతంగా అనువదించారు.

'న్యూడ్' కవితా సంకలనం లోని కొన్ని కవితల అనువాదాలు చదవండి.....

నేను

గతంలో నేనే, ఇప్పుడూ నేనే
నేనే నదిని, వృక్షాన్ని
ఆకాశాన్ని, భూమినీ కూడా
నేనే ఆలయాన్ని, అంతఃపురాన్ని
షియా ని, సన్నీ ని కూడా

ప్రార్థన వేళ
పండిత్ ల చేతిలో దివ్వెని.
ఖాజీ నుదిటి మీద
నమస్కార చిహ్నాన్ని.
ఉపదేశకుడి గుండెల మీద
వేలాడుతున్న శిలువను.
గతంలో నేనే, ఇప్పుడూ నేనే.

'ఒంటరి ఛాయ్'

మధ్యాహ్నపు గాఢ నిద్ర తర్వాత
తరుచుగా లోపల
లెక్కలేనంత నిశ్శబ్దం పేరుకు పోతుంది
పాత జ్ఞాపకాలు తిరిగి జీవం పోసుకుంటాయి.
ఓ కప్పు వేడి వేడి సాయంకాలపు టీ తో
అర చేతుల్ని వెచ్చ బరుచుకుంటూ
సూర్యాస్తమయం లోంచి రాత్రిని దర్శిస్తాను.
పడగ్గది పైకప్పు పై
వేలాడుతున్న ట్యూబ్ లైటు వెలుగులో
ఓ బల్లి కీటకం కోసం వేచి చూస్తున్నది.
నిప్పులపై కాలుతున్న రొట్టె లోంచి
పిండి కాలుతున్న వాసన గుర్తుకొస్తే
కళ్ళు వెలిగిపోతాయి.
రాత్రి కురిసిన చిరు జల్లులకు
పై కప్పు చల్లబడింది
రేడియోలో పాత పాటలు వింటూ కళ్ళు మెరుస్తాయి
రాత్రంతా ఓ ముఖం కోసం
ఎదురు చూస్తూ వుంటాను.
సూర్యోదయానికి ముందు మెల్లిగా
నిద్రలోకి జారుకుంటూ
తలగడలో ముఖం దాచుకుంటాను
వీధి చివర
ఆలయం ప్రార్థనలలో మంజీర నాదాలు ధ్వనిస్తున్నాయి.
మధ్యాహ్నపు గాఢ నిద్ర తర్వాత
తరుచుగా లోపల
లెక్కలేనంత నిశ్శబ్దం పేరుకు పోతుంది
పాత జ్ఞాపకాలు తిరిగి జీవం పోసుకుంటాయి

'ఇంట్లో ఒంటరిగా వదిలేయకు'

ఇంట్లో నన్ను ఒంటరిగా వదిలేసి వెళ్ళకు
నువ్వు ఎదుట లేకుంటే టీవీ ఆన్ కాదు
కప్ బోర్డుకు వేసిన తాళం తెరుచుకోదు.
నల్లాకు జలుబు చేస్తుంది
పిచ్చిది టవ్ టవ్ మంటూ చీదుతూ వుంటుంది.

లైట్లు వెలుగుతూ ఆరుతూ దొంగాట ఆడతాయి
ఎయిర్ కండీషనర్ వేడి గాలిని వెదజల్లుతుంది.
ఏ కారణమూ లేకుండానే ఇంటర్నెట్ మూగ బోతుంది
నువ్వు రాగానే మరే కారణమూ లేకుండానే కనెక్ట్ అవుతుంది.
గాలితో పరదాలు జత గూడి నన్ను భయపెడతాయి
రాత్రంతా కుట్రలు చేస్తాయి
నన్ను ఒంటరిగా వదిలి వెళ్లకు.

రి యూనియన్

ఆయన శవం కట్టెలపై కాలిపోయింది
ఆయన పేరు నాలుకపై పూడ్చివేయబడింది
ముఖం నిప్పుల కుంపటి అయింది
అవయవాలు కాలి బూడిదయ్యాయి,
ఆజాను బాహుడయిన నా సోదరుడు
ఇప్పుడు బూడిదయి
ఓ చిన్న సంచీలో ఇమిడి పోయాడు,
నదిలో కలిపేసాము.
నేనెప్పుడూ ఆ నది ఒడ్డున కూర్చుని
ఎదో ఒక రోజు నేనూ ఈ నదిలో కలిసిపోయి
ప్రవహించి అతన్ని కలుసుకునేందుకు వెళ్తానని తల పోస్తూ వుంటాను

వీలు చేసుకుని చదవాల్సిన మంచి కవితా సంకలనం 'న్యూడ్'
(ఆన్లైన్ లో అందుబాటులో వుంది)

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 885వ రోజు 'తిరస్కారం' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'తిరస్కారం' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...
-సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంత కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

ఎదురీతకు ఆస్కారం

తిరస్కారం ఓ కనువిప్పు
ముందుబాటకు మనసు చూపు!!.
ఓ తిరస్కారం
అభ్యుదయానికి మార్గం
కసిని పెంచి
మసిని చేసేందుకు
ఓ అడుగు ముందుకు!!.
అభ్యున్నతికి పాఠం
ఎదురీతకు పీఠం!!
చరిత్ర నేర్పిన రాజనీతి
చాణుక్య చాతుర్యం
చంద్రగుప్తునికి సింహాసనం.
రామాయణ భారతంలో తిరస్కారం
శూర్పణఖ శిఖండిల వల్ల
అయోమయం!!
ఓ తిరస్కారం
అహంకారం బుసలు గొట్టి
మమకారం తుంచి
తెలివిని పెంచి
బాధకు లేపనం పూసి
నమ్ముకుంటే శ్రమ శక్తి
తిరస్కారం కలిగిన చోటే
పురస్కారం
లేదు ఏ లోటు
అనడానికి ఏమి లేదు ఆస్కారం
అందరికీ ఓ నమస్కారం!!.

- డా.చీదెళ్ళ సీతాలక్ష్మి

కొన్ని ప్రయోజనాలు

మంచి చేసిన చోటనే
కారణం లేకుండానే
ఆదరణ కోల్పోయినపుడు
ఒక తిరస్కారపు చూపు
పదునైన బాణంలా..!!.
సమూహాల సందట్లో సదేమియాగా
కొట్టుకొచ్చిన కాపీలతో
మది తుఫాన్ ముందు అలజడి
ఒక్క తిరస్కారపు కవిత
గుమ్మడికాయల దొంగల
భుజాలపై పల్లేర్ల శాలువా!.
వద్దన్న చదువుకే
నిర్బంధం చేసే పెద్దలకి
దిమ్మతిరిగే గుణపాఠం
ఓ తిరస్కారపు చర్య
చదువుమాని స్వయం ఉపాధి!.
సిన్మా కటౌట్లకి పాలాభిషేకాలు
మూగజీవుల రక్త తర్పణాలు
మానవత్వం లేని వెర్రి విసనకర్రలూ
ఓ తిరస్కారం ఫిర్యాదుతో
సిగ్గుతో తల దించుకునేలా!.
ఇంటెడు చాకిరీకి
ఇనపగుగ్గిళ్ల వంటి మాటలు
ఇంకానా ఇకపై సాగదు
ఓ తిరస్కారపు ప్రయాణం
ఉపాధి కోరుకుంటూ!
ఆమె విలువ తెలిసేలా!
ఎన్ని వేషాలేసినా
పురుషోత్తముల ఇల్లు
గుల్లయేలా!!.

-ఎం.వి.ఉమాదేవి

అయిష్టం వల్లే

ప్రతి రోజూ ఎన్నో పనులు
అయిష్టం వల్లే తిరస్కారం
ఆహారం మొదలు
రోజూ మనకి నచ్చిన
వంటకంతో సహా
ఎన్నో రకాల పనులు పూర్తిగా
వాటిని తిరస్కరించలేక
అయిష్టంగా చేస్తాం.
చేసే పనులు
చాలా వరకు
పూర్తి గా తిరస్కరించడం కుదరదు
పురస్కారాలూ ఆస్కార్లూ
ఎంతో బాగుంటాయి
కానీ అవి రావడం
ఎంతో కష్టం కదా!
అందుకే
అందిన జీవిత విలువలను
తిరస్కరించకుండా
పురస్కారాలుగా మార్చుకుంటే
జీవితంలో వత్తిడికి స్వస్తి.

-నారుమంచి వాణీప్రభాకరి

ప్రేమకు చోటేది

పగలు పూసే చోట
పూసినపూలకు చోటుందా..?
పగుళ్ళు పుట్టే చోట
విప్పిన మొగ్గలకు
పరిమళాలు ఉంటాయా..?.
రోజు రోజుకు
మనసులోని మాటలన్నీ
విప్పని మూటలా
మారిపోయే చోట
నటించడమంటే తెలియక
అపరిచితమనే
ముసుగు తొడుక్కొని
పక్కకు చూస్తుంటాయి
కనుపాపలు రెండు.
నడిచే దరిపై
కంటకాలు ఉంటాయని
తెలిసిన క్షణాన
తిరస్కార మంత్రమే
జపమై సాగుతుంటే
మదిలోకి
తొంగి చూసిన ప్రాణం
అహంకార పడగెత్తగలిగితే
ఇక నమ్మకానికి ద్రోహమే కదా.
మూసిన తలపుల
తడికల మనసంతా
విరిగిపోయిందేమోనన్న ఊహ
ఎవరికీ పట్టదు కానీ
ప్రాణం తీసేంత ప్రేమ
వెంటలేదని ధైర్యమే
ఇక
నిండు జీవితానికి తోడవుతుంది.

-శ్రీలత రమేశ్ గోస్కుల

శిరోధార్యం

అహంకారం ఆరంభం
తిరస్కారానికి తొలి మెట్టు
అంతా సమానం అనుకుంటే
తిరస్కారానికి తావేదీ!.
ఒకచోట తిరస్కారం
సమాజానికి అహితం
పగ విద్వేషాలకి బీజాలు
అది కుటుంబ మైనా
సమాజమైనా
నేరతత్వానికి నాంది
సమాజానికి
చీడపురుగు తయారు
విచ్ఛిన్నానికి దారి.
ఛీత్కార తిరస్కారాలే
భూషణాలుగా
ఉన్నత స్థాయి కి
ఎదిగే కొందరు
మనకి ఆదర్శం.
కథలకి పత్రికల తిరస్కారం
రచయితలో పెంచే పట్టుదల
మెరుగుదలకి మరింత కృషి
భవిష్యత్తుకి మంచి పునాది.
నమస్కారానికి తిరస్కారం
తిరగబడిన సంస్కారం
ఎన్నో తిరస్కారాల
తర్వాతే పురస్కారం
అనే నానుడి
అందరికీ శిరోధార్యం.

-మోటూరి శాంతకుమారి

ఇవ్వకు ఆస్కారం!

తిరస్కారానికి ఇవ్వకు ఆస్కారం
దానితో పెరుగుతుంది ప్రతీకారం
గోటితో పోయేది గొడ్డలి దాకా!
సౌమిత్రి తిరస్కారం తో
తిక్కరేగిన శూర్పణఖ నడిపింది
సీతాపహరణం.
భీష్ముడి నిరాకరణ
సాళ్వరాజు తిరస్కారంతో
అంబ శిఖండిగా!
భీష్ముని అంపశయ్యకు కారణం.
ఆంగ్లేయుల నక్కజిత్తులు
బెంగాల్ విభజనతో
తోకతొక్కినతాచులా
స్వదేశీ ఉద్యమం
సహాయనిరాకరణతో
తెల్లతోలు వాడి వేలితో
వాడికంటినే పొడిచిన
భారతీయుల ఆత్మ గౌరవం.
పద్మపురస్కారం
ఆలస్యంగా ఇచ్చారని
గాయని జానకి నిరాకరణ.
తనకు రొట్టె
ఇతరులకు ముక్క
అనే స్వార్థ రాజకీయ నేతల
నక్కజిత్తులకు
ముక్కు నేలరాసేలా
బుద్ధి చెప్పే జనాలు!.
గురిచూసి ఎరవేసే
బుల్లోడికి
అమ్మడి తిరస్కారం తో
గంగవెర్రెత్తి
హంతకుడిగా మారే
చేటు కాలం
ఆత్మహత్యకు పాల్పడే
పిరికితనం.
పెద్దల సలహాలు తిరస్కరించి
కష్టాల ఊబిలో చిక్కుకుని
లబోదిబో అంటూ యువత.
సబబైన ప్రజల కోరికలు
అవసరాలు తిరస్కరిస్తే
ముదురుతుంది వ్యవహారం
ఎన్నికల్లో ఓటు గల్లంతు
ఆపై గొంతు చించుకున్నా
పదవికే ముప్పు.
అభాసు కాకుండా
అందరితో సెభాష్ అన్పించుకుంటూ
వేయాలి అడుగులు
తిరస్కారానికి ఇవ్వరాదు ఆస్కారం.

-ఎ.రాజ్యశ్రీ

కొని తెచ్చుకోకు కయ్యం

తిరస్కారమో
ధిక్కారమో
నిరసనో నిరాకరణమో
పేరేదైనా
వివాదానికి దగ్గరి మార్గం
అమ్మ మాట తిరస్కరిస్తే
తిట్ల పురాణం
నాన్న మాట ధిక్కరిస్తే
బడితపూజ ఖాయం
గురువు మాట ఆక్షేపిస్తే
భవిత అంధకారం
బాసు మాట నిరాకరిస్తే
ఎదుగుదల శూన్యం
ప్రేయసి మాటను తిరస్కరించిన క్షణం
ప్రియుడి స్థానంలో ఇంకొకడు ప్రత్యక్షం
భార్య మాటకెదురు తిరిగిన నిముషం
పుడ్డు, బెడ్డు మరచిపోవాలి తథ్యం.
ఇన్ని ఇబ్బందులున్న తిరస్కారం
కడకు దేవుడికైనా తగని వ్యవహారం
తిరస్కారంతో కొని తెచ్చుకోకు కయ్యం
అంగీకారంతో సాధించు సర్వం
తలవంచుకు పోవడమే శ్రేయస్కరం
అవసరం రాజీతో సమన్వయం
తిరస్కారానికి పెడితే నమస్కారం
అది కదా వివేకవంతుల లక్షణం.

-జె.వి.కుమార్ చేపూరి

గర్వం

తిరుగులేని అహంకారమే
మూలం తిరస్కారానికి
మనని మింగేసేదే అహంకారం
దానికి ప్రతి రూపమే గర్వం !!.
అభిమానం ఉండొచ్చు
యుక్తాయుక్త విచక్షణ
అవసరం
ఏ మాటకైనా పట్టువిడుపు
ప్రతి రూపమౌతుంది!.
మనసు సుతి మెత్తనిది
మనిషి అహంకారం ఒక పెద్ద కొండ
మనసుని అదుపులో పెట్టి
సవ్యాపసవ్యాలు.
మానవ మానం కాపాడుకోవాలి
ఉదాహరణలు వేవేలు
చెప్పనవసరం లేదు
కోరినది
అడిగినది ఇసుమంతైనా.
పెద్దమనసుతో ఆమోదిస్తే
ఆ వ్యక్తి అసమాన్య
ప్రతిభావంతుడు
వెలుగులిస్తాడు
ఆకాశంలో ఆదిత్యునిలా!!.
మన్నన మంచిది
మాట మర్యాద కోరు
మనిషి మనిషికి ఉండే
సత్సంబంధాలు అపూర్వం !!
అవి నిలబెట్టుకోవాలంటే
ఉపయోగించాలి మన జ్ఞానం
మంచికై ఒక మెట్టు జారితే తప్పేంటి?
మనుగడకై సర్దుకోవాలి మంచి చూసి.

-కె.కె.తాయారు

ఆత్మజ్ఞానం

ఏమనుకుంటున్నావు?
మొత్తం నేనే
నన్ను కాదని దాటగలవా ?
చూద్దాం -ఎంతవరకు పోగలవో?
ముదిరిన అహంభావం.
నేను లేకపోతే
అప్పుడు తెలుస్తుంది
చెమటలు కక్కుతున్నా ఒక్కణ్ణే
ఎవరికీ ఏమి పట్టదు
ఏమిటో ఈ లోకం!
చెదిరిన అజ్ఞానం.
అంతా నాకే తెలుసని
అహంభావం
వేరెవరికీ
ఏమి తెలియదనే అజ్ఞానం
అసలు తనకే
ఏమీ తెలియదన్న విషయం
తెలియని అజ్ఞాని.
గీతలో చెప్పినదే
నీ కర్తవ్యం నువ్వు చేయి
ప్రతిఫలాన్ని ఆశించకు
అసలు సిసలైన ఆత్మ జ్ఞానం .

-నగునూరి రాజన్న

చిత్రం కాదు...

చిత్రం కాదు...
గర్భం దాల్చిన వెంటనే ఆరంభం
ఆడపిల్ల అని తెలియగానే
ఆగకుండా గర్భవిచ్ఛిన్నం
అక్కడే ప్రారంభం తిరస్కారం.
కానీ చిత్రంగా..
ముచ్చటగా వేడుకతో ఆరంభం
మగపిల్లాడి జననం
మెచ్చుకోవాలి
పెంచి పెద్దచేసే వైనం
ముసలి తలిదండ్రుల
పాత్రలకు ఇక శుభం
వారి జీవితాలిక
వృద్ధాశ్రమాలకే పరిమితం
ఇక్కడితో అంతం తిరస్కారం.

-బస్వమోహన్ రావు

తెలుగుజాతికి సరిపడ సాహిత్యాన్ని అందించిన సినారె

ఆచార్య శివారెడ్డికి సినారె పురస్కారాన్నిప్రదానం చేసిన డా॥కె.ఐ. వరప్రసాదరెడ్డి. చిత్రంలో డా॥యం.కె.రాము, డా॥యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, డా॥జుర్రు చెన్నయ్య తదితరులు.

రసమయి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మహాకవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహిత డా॥సి. నారాయణ రెడ్డి జయంతి మహోత్సవాన్ని సోమవారం తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలో నిర్వహించారు. ఏపీ అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షుడు డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో శాంతా బయోటెక్ అధినేత డాక్టర్ కె.ఐ. వరప్రసాదరెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ.. తెలుగు జాతి ఉన్నంత వరకు సరిపడ సాహిత్యాన్ని అందించడంతో పాటు తెలుగు భాష అందాన్ని, సుగంధాన్ని పంచిన మహాకవి సినారె అని కొనియాడారు.తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డిని డా॥సినారె పురస్కారంతో సత్కరించారు. రుబాయి కవి సమ్రాట్ డా॥ తిరుమల శ్రీనివాసాచార్య, పరిషత్తు ప్రధానకార్యదర్శి డా॥ జుర్రు చెన్నయ్య మాట్లాడారు. నిర్వాహకులు డా॥ఎం.కె. రాము స్వాగతం పలికారు. ఎం.కె.ఆర్. ఆశాలత వ్యాఖ్యానం చేశారు.

46 కిన్నెర
ఆహ్వానం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
భాషా సాంస్కృతిక శాఖ
సహకారంతో...
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
నిర్వహణలో
సుప్రసిద్ధ సాహితీ వేత్త
డా॥ పోలేటి పార్వతీశం రచించిన
ఊహల పొత్తిళ్ళ నుంచి
కవితా సంపుటి
ఆవిష్కరణ - అంకితోత్సవం
గురువారం 6-7-2023, సా॥ 6 గంటలకు
రవీంద్రభారతి సమావేశ మందిరం,
మొదటి అంతస్తు, హైదరాబాదు
ముఖ్యఅతిథి - ఆవిష్కర్త : డా॥ కె.వి.రమణ, ఐఎఎస్ (ఎ)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు
సభాధ్యక్షులు : ఆచార్య ఎన్. గోపి
పూర్వ ఉపాధ్యక్షులు, పాట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
కృతి స్వీకర్త : శ్రీ రాపూరి వెంకటేశ్వర్లు
పూర్వ డైరెక్టర్ జనరల్ ఆకాశవాణి, న్యూఢిల్లీ
విశిష్ట అతిథి : డా॥ పాలకుర్తి మధుసూదనరావు
పూర్వ సంచాలకులు దూరదర్శన్, పూర్వ సి.ఇ.ఓ., ఎస్.వి.బి.సి.
గౌరవ అతిథి : శ్రీమతి ఐనంపూడి శ్రీలక్ష్మి, కవయిత్రి
సంచాలకులు, దృశ్యశ్రవ్య విభాగం, తెలుగు విశ్వవిద్యాలయం
లలిత గీత విభావరి శ్రీమతి వేదాల శశికళా స్వామి బృందం
డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (ఎ)
అధ్యక్షులు
మద్దాళి రఘురామ్
కార్యదర్శి

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.

కవితోద్యమమే ఊపిరైన డా॥ రావి రంగారావు


సహధర్మచారిణి ప్రభావతితో రావిరంగారావు

డా॥ రావిరంగారావు జననీ జనకులు వీరయ్య-అచ్చమ్మ

-ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ
పూర్వ ఉపకులపతి ద్రావిడ విశ్వవిద్యాలయం-కుప్పం

పూర్వ ఉపకులపతి, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం సాహిత్య ప్రమాణాలకు ఒకప్పుడు గీటురాయి ' భారతి ' మాసపత్రిక. తెలుగు సాంస్కృతిక పునరుజ్జీవనంలో ఆ పత్రిక పాత్ర అనుపమానం. అప్పట్లో ఆ పత్రికలో ఒక రచన వచ్చిందంటే, సాహిత్యరంగంలో ఆ రచయితకు ఓ స్థానం, స్థాయీ ఉన్నట్లే.

'70ల ప్రారంభానికే అందులో కవిత్వం ప్రచురింపబడ్డ కవి రావి రంగారావు గారు. అప్పటికి ఆయన వయస్సు ఇరవైకి అటూ ఇటూగా ఉండొచ్చు. జన్మతః కవితాగంధం ఆయన వెన్నంటి వచ్చింది. అంచేతే హలం పట్టుకొన్న చేయి కలం పట్టుకొని ఆ చిన్నవయసుకే కవితావ్యవసాయం చేయసాగింది. స్వయంకృషితో అధ్యయన సారం కూర్చుకొని ఎన్నెన్నో కృతుల పంటల్ని పండిస్తూనే వచ్చింది. ' సాహితీమిత్రులు' పేరిట సహకార వ్యవసాయం కూడా సాగించి, మరింత మంది ఫలసాయాన్ని లోకా నికి అందించింది. " కవీ రైతూ దేశానికి రెండుకళ్ళు"- ఇది ఆయన ఒకానొక కవిత శీర్షికే కాదు, ఆయన కవితా తత్త్వం, ప్రగాఢంగా విశ్వసిం చిన జీవన తత్త్వం.

" పొలంగట్టు గుండె/ ఎలా కొట్టుకొంటోందో తెలుసా.../ కన్ననేలను ముక్కలు ముక్కలుగా విడగొట్టు కొంటున్నది''? అంతవరకే అని ఊరకొని ఉంటే ఆయనలోని రైతుకవి మాత్రమే తెలిసేవాడు, ఆయన కవితాతత్త్వం తెలిసేది కాదు. పొలంగుండెను ఒక ముక్తకం, లేదా, చరణంలో చెబితే ఆ తర్వాతి చరణాల్లో కుండగుండెను, కుండీ గుండెను, తుపాకీ గుండెను, జెండా గుండెను అన్నిటినీ చెప్పి-చివర్లో- " ప్రపంచానికంతా గుండె కొట్టుకుంటోంది/ "గుండె" ఉన్న ఈ మనిషికి తప్ప " అని ముగించేస్తాడు. ఆ ముగింపు తర్వాత చదివినవారు నిశ్శబ్దంగా తమలో ఏం పట్టనట్లు కొట్టుకొంటున్న గుండెశబ్దం విని మౌనంగా తమని తాము ప్రశ్నించుకోవాలి! అదీ ఆయన కవితా తత్త్వం. సామాజికంగా బాధ్యత తెలిసి, పరిణితి పొందిన కవులు మాత్రమే కవిత్వంతో పాటు, కవితా తత్త్వాన్ని కూడా నిర్దిష్టంగా కలిగి ఉంటారు. పొలంపని మాని ,కలంపని లోకి దిగినప్పుడే ఆ తత్త్వం పట్ల ఆయన స్పష్టత కలిగి ఉన్నాడు. అంచేతే-

" నాకూ మా నాన్నకూ తేడా లేదు/మా నాన్న హలం పొలంమీద పెట్టి అక్షరాలు రాస్తున్నాడు/ నేను కలం కాగితమ్మీద పెట్టి ధాన్యం పండిస్తున్నాడు.." అంటూ రెండు తరాల దృక్కోణ సమన్వయాన్ని పరిచయం చేసి, 'తూర్పు దిక్కు నుంచి/ మార్పుకోసం సాగివస్తున్న వారి నడుమ ?-- " మామధ్య నడచి వస్తున్నాడు/ మా చిటికెన వేలు పట్టుకొని / దిక్కుల్ని పలకరిస్తూ చిరునవ్వుతో కిరణభానుడు / ప్రపంచాన్ని పాలించే రేపటి మా వారసుడు...." అని

చాలా స్పష్టంగా ప్రకటించాడు. ఆ ప్రకటన వెనుక అభ్యుదయ కవితోద్యమం నీరుగారిపోయిన స్థితిలో కొత్త ఊపిరి తిప్పు కొంటున్న విప్లవ కవితాభావాలు ఉన్నాయి. అయితే అది తీవ్ర విప్లవవాద భావాలు కాదు, వ్యవస్థలో భాగంగా ఉంటూనే, వ్యవస్థనుం భ్రష్టు పట్టిస్తున్న అన్ని రకాల కుళ్ళును కడిగేయాలని, ఆ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అనివార్యమని, మేధావి వర్గానికి చెందిన వాళ్ళు చేతులు మూడుచుకు కూర్చోవడం పాపమనీ ప్రకటించిన బాధ్యతా యుత పౌరవిప్లవ భావాలు. '70ల లో బాధ్యతగల పౌరులందర్నీ ప్రేరేపించిన భావాలు అవి. వాటిపట్ల నిబద్ధతతో కలం అందుకొన్న పౌరమేధావి రంగారావుగారు. మేధావి అంటే ధనిక ప్రజాస్వామ్యపు ఊడిగం చేస్తూ కళ్ళు మూసుకు తన బ్రతుకు తాను సుఖంగా బ్రతికేసేవారు కాదు.

అలాటివారివల్లే దేశానికి ఇలాటి దుస్థితి దాపురించిందన్న ధర్మాగ్రహంతో " బాధల హిమాలయాలెక్కి చూస్తుంటే/ అడుసులో గిలగిలా కొట్టుకొంటున్న/ చేపపిల్లలా నాదేశం..." అనే ఆక్రోశానికి గురయ్యేవాడు ఈ కవి. అందుకే ' మేధావికి బహిరంగ లేఖ' అనే కవిత రాస్తూ ..." కుక్కన్నా/ కుక్కలాంటి మనిషన్నా/ నాకసహ్యం..'' .... " వేటకుక్కలన్నా/ వేటకుక్కలాటి వీరులన్నా/ నాకెంతో ఇష్టం..."అని నిర్మొహమాటంగా చెబుతాడు. మనం " ఉన్న రెక్కలు ఊడబెరుక్కొని/ పరాయి రెక్కలు కొనుక్కొని/ పాతాళాని కెగిరిపోతున్న పక్షులం..." అంటూ, "మనుషుల్లోంచి వచ్చే మనీషులు కావాలిప్పుడు/ మనీషుల్లోంచి వచ్చే మనసుకన్ను.. మూడో కన్ను..తెరిచే మాహేశ్వరులు కావాలిప్పుడు" అని తన ఆకాంక్షను, ధర్మాగ్రహంతో " పులి తోలు కప్పుకొన్న ఈ గాడిద వ్యవస్థ" మీద ' విల్లు ఎక్కుపెట్టే వీరుల ఎనీబజీఎ నిరీక్షిస్తూన్న తన ఆకాంక్షను, స్పష్టంగా వ్యక్తపరుస్తాడు. సుమారు నలభై అయిదేళ్ళ తన సుదీర్ఘ కవితా ప్రస్థానంలో ఆయన 25 పైనే కావ్యసంకలనాలు వెలువరించినా, ఆయన కవితా తత్త్వంలోని ప్రధాన పార్శ్వం ఇదే.

'70 ల ప్రాంతంలో విప్లవ భావజాలాన్ని వ్యక్తీకరించిన కవితల్లో చాలా భాగం నినాదాలే చోటు చేసుకొన్నాయి కానీ, కవిత్వం పాలు అడుగంటి పోసాగింది అనే విమర్శ ఉంది. రాజకీయాలకు , కవిత్వానికి మధ్య స్పష్టమైన భేదం ఉంది, రాజకీయం వస్తువు కావచ్చు కానీ, అభివ్యక్తిలో కవితాత్మకత కనుమరుగు కాకూడదన్నది కవిత్వాన్ని అభిమానించే వాళ్ళందరూ వ్యక్తపరచిన విషయం. న్యాయమైన ఆ ఆకాంక్షమీద చాలామంది విప్లవ మేధావులు తీవ్రంగా దండెత్తారు. అకవులైన చాలా మంది కుర్ర కవులకు అది అండగా నిల్చుంది . కాలం ఈ అంచు నుంచి ఇప్పుడు చూస్తే, అది ఓ మంచి ఉద్యమ కవితకు ఏ పాటి మేలు చేసిందో ఇప్పుడందరికీ తెలిసిన సత్యమే. శేషేంద్ర తనకు తనే ఒక ఉద్యమమై ఉద్యమించి వచ్చేవరకూ, తెలుగు కవిత కోలుకోలే దన్నదీ సత్యమే. విప్లవం వల్ల వచ్చిన అకవితా జబ్బును నయం చేయడానికి శేషేంద్ర 'విప్లవం' నినాదాన్ని అరువుదెచ్చుకొని, ఆ మాటతో కొత్త గిరాకీకి బదులు, తనకు తను అన్యాయం చేసుకొన్నా డన్నదీ సత్యమే. ఈ సందర్భంలో ఈ మాటలు అవసరం లేకపోయినా స్మరించుకోడ మెందుకంటే, కవిగా రంగారావుగారిని ఒక చారిత్రకనేపథ్యంలో మదింపు వేసుకోడానికి. ఒక ఉద్యమ కాలంలో వచ్చిన కవి 'వైయక్తికస్థాయి' ని గుర్తించాలంటే, చారిత్రక నేపథ్యంలోంచి అతణ్ణి చూడ్డం అనివార్య మౌతుంది. రంగారావుది 1.అప్పటి సమకాలీనపంథా గుర్తింపు కోసం తెచ్చిపెట్టుకొన్న విప్లవ కవితా దృక్పథం కాదనీ, సహజమైన


సిలీకానాంధ్ర వ్యవస్థాపకులు కూచిబొట్ల ఆనంద్‌తో..

బౌద్ధిక ధర్మావేశమనీ, 2. అది 'విప్లవ కవిత్వం' కాదనీ,'పౌర విప్లవ' దృక్పథమనీ, అదే ఆయన కవితాతత్త్వమనీ, 3. అన్నిటికీ మించి ఆయనలో సహజంగానే కవితాసౌందర్య స్పృహ, కళాత్మకత ఉందనీ, అదే ఆయన్ను కవిని చేసిందనీ గుర్తించడానికే. అచ్చపు కవిత్వం పట్ల ఆయనకు ఖచ్చిత మైన నిబద్ధత ఉంది కాబట్టే, " జైల్లో చిక్కుకొన్న సౌందర్యాల్ని కాగితంపై విడుదల చేస్తాడు చిత్రకారుడు/శబ్దాల పువ్వులలో అట్టడుగున స్రవించే మాధుర్యాన్ని ప్రసారం చేస్తాడు గాయకుడు/ భాషామందిరంలో మత్తుగా నిద్రిస్తున్న నిప్పు రవ్వల్ని సూర్యబింబాలుగా మేల్కొల్పుతాడు కవి '' వంటి అందమైన భావుకతతో కూడిన పంక్తులను రాయడమే కాదు, 'సాహితీమిత్రులు' ను తెలుగునాట ఒక చెప్పుకోదగ్గ సంస్థగా నిలబెడుతూ ఎందరి చేతనో భావుకతా ప్రధానమైన కవితల్ని రాయించి , పేరు పెట్టని కవితా గురుకులాన్ని నడిపాడు. కవిత్వంలో బాల కవిత్వంనుంచి బాలాకవిత్వంవరకు ఎన్నో చక్కని ప్రయోగాలను చేశాడు, చేయించాడు. వాటన్నిటిలోనూ ఆయనకు చక్కటి చారిత్రక గౌరవాన్ని సమకూర్చిపెట్టిన ప్రయోగం 'మినీకవిత' ప్రయోగం.

'70ల పరిణామ ఫలంగా విజృంభించిన అకవితాదృష్టికి చికిత్సగా వచ్చిన ప్రయోగాల్లో , రూపం రీత్యా చిన్న దైనా, గుణంరీత్యా గణనీయమైనది ' మినీ కవిత'. అది ప్రయోగం మాత్రమే కాదనీ, ఒక కొత్త కవితోద్యమమనీ అప్పట్లో చాలా వాదవివాదాలే నడిచాయి. దానికి ముఖ్యప్రవక్త రంగారావుగారే. నిస్సందేహంగా ఆయనే దానికి తొలి లక్షణ శాస్త్రకర్త. మినీకవిత లక్షణాలను విడదీసి నిరూపిస్తూ, నిర్వచిస్తూ '80కి ముందే కాబోలు ఆయన భారతిలో రాసిన వ్యాసం ఆ తర్వాత ' ఏది మినీకవిత' అనేపేరుతో లఘుపుస్తకిగా విడుదలై, 'మినీకవిత మేనిఫెస్టో' గా అభివర్ణితమై బహుళ ప్రచారం అందుకొంది. తాము కవిత్వ రాయగలమా? అని ఆత్మవిచికిత్సలో పడే అనేకమంది ఔత్సాహికులచేత కలం పట్టించి, 'మాదీ ఒక షాయిరీ వినండి' అని గొంతు పలికించింది. వీరిది లక్షణశాస్త్ర కర్తృత్వమైతే, వీరి మిత్రులు జి.వి. పూర్ణచంద్ గారిది లక్ష్యగ్రంథ నిర్మాణం. శ్రీశ్రీ గారి కాలం నుంచి,

ఆచార్య ఎన్.గోపితో..

అప్పటిదాకా మినీ కవిత ప్రక్రియ లోకి వచ్చే వివిధ కవితలనన్నిటినీ విశేష శ్రమకోర్చి సేకరించి బహుశః 'వెయ్యిన్నూట పదహార్లు' అనే పేరుతో ఒక సంకలనంగా వెలువరించారు.'70ల ప్రారంభానికి మొగ్గతొడిగి,'80లకు పరిపూర్ణంగా విచ్చుకొన్న మినీకవిత వికాసం వెనుక వీరిద్దరి సేవ,పాత్ర నిరుపమానం. ఎటుతిరిగీ అప్పటికి ఇద్దరూ చిన్నవారు కావడంతో, తరువాత వచ్చినా సీనియర్లు కేంద్రస్థానం ఆక్రమించుకోవడం జరిగింది. పూర్ణచంద్ గారయితే తన కవితలకు బొమ్మలు కూడా చేకూర్చి, కవితా శ్రవణాలు కాదు- ప్రదర్శనలు నిర్వహించారు. వారి ప్రదర్శనలు, వీరి ప్రసంగాలు మినీకవితకు మెగాప్రచారాన్ని కల్పించాయి.

శ్రీశ్రీ నుంచి, అప్పటిదాకా వచ్చిన ఉత్తమ మినీకవితలసంకలనం సాహిత్యంలో ఇది రూఢికెక్కిన పాత ప్రక్రియే అని విమర్శకులకు సమాధానం, ఔత్సాహికులకు భరోసా ఇవ్వడంకోసమే వచ్చింది. నిజానికి ఆ కొత్త భరోసా అవసరం లేదు. అతి ప్రాచీన కాలం నుంచి భారతీయ సాహిత్యంలో ముక్తక సంప్రదాయానికి ప్రత్యేక ప్రాధాన్యముంది. అలాగే షట్పదులకు కూడా! వాటిని తెలిసిన వారికి లఘుకవితల విశిష్టతని విడిగా చెప్పక్కర్లేదు. అయితే కొత్తగా వచ్చే ప్రతి రూపభేదం వెనుక ఒక కొత్త తాత్త్విక దృక్పథం ముడిపడి ఉంటుందనేది ప్రక్రియాశాస్త్రంలోని (జెనాలజీ) మొదటి సూత్రం. దాన్నిబట్టి చూస్తే అభ్యుదయకవిత్వం తర్వాతి రూపంగా వచ్చిన 'వచనకవిత' సరళ మాన వతా వాద కవితకు పర్యాయ రూపంకాగా, ఆ తర్వాతి 'విప్లవ కవిత' మరో రాజకీయవాద కవితగా మారగా, దాన్నుంచి బయటికి వస్తూ,విప్లవనినాదం ఆవేశం, నిబద్ధతలతో సంబంధం లేకుండా సరళమైన కవితాత్మక, లేదా, కవితా సౌందర్యాత్మకభావావేశాలను, సింపుల్ ఫీలింగ్స్‌ను వ్యక్తపరిచే కొత్త కవితారూపంగా మినీకవితకు తనదే అయిన తాత్త్వికరూపముంది.తన సాహిత్య అధ్యయన కాలంలో అత్యధికభాగం ఈ రూపతత్త్వ అవగాహనకే వెచ్చించి, దాని పైనే పరిశోధనలు చేసి, ప్రతి చోటా ప్రసంగాలు చేసి దాని ప్రచారానికి అపారకృషి చేసిన ఏకైక వ్యక్తి రంగారావుగారే.

తేటగీతి , ఆటవెలది వంటి తేట తేట తెలుగు ఛందస్సుల్లో బాగా చేయి తిరిగినవారు కనుక, శతక పద్యాలు నుంచి బాలగేయాల దాకా రూప ప్రయోగాలు బాగా చేసినవారు కనుక, ఆ సాంప్రదాయక రూపాల్లో కూడా చక్కటి సామాజిక అభ్యుదయ కాంక్షనే అభివ్యక్త పరచినవారు కనుక, ఆయన చేతుల్లో మినీకవిత మంచి పటిష్టమైన రూపాన్ని సంతరించుకొందనడం కేవల స్వభావోక్తి. మినీ కవితలకు ప్రాణమైన 1. సంక్షిప్తత, లేదా, క్లుప్తత, 2. చమత్కారికత,3.అర్థ గాఢత ఆయన మినీకవితల్లో ముప్పేటలా అల్లుకొని, 4. ఆశు రీతితో అలవోకగా సాగుతుంటాయి. ఎన్ని పోకడలు పోయినా, మినీకవితల్లో కొట్టొచ్చి నట్లు కనిపించాల్సిన గుణం- చమత్కృతే! అంచేతే శేషేంద్ర గారు తాను ఆశువుగా వదిలే లఘుకవిత ల్ని''చమత్కారికలు'' అని వ్యవహరించేవారు. రంగారావు గారి మినీకవితా చమత్కృతులు ఈ గ్రంథంలో బహుధా ఉదాహృతమై ఉంటాయి కనుక వాటిని ప్రత్యేకంగా ఇక్కడ ఉదహరించడం లేదు. ఇందులో వారి కవితా తత్త్వ పరిచయం మాత్రమే ఉద్దేశించబడింది.

'' బాలలకు బాల కవిత్వం, యువకులకు మినీ కవిత్వం" అనే వారి నినాదం బాగా ప్రచారం పొందిన మాట.

బహుగ్రంథకర్తలై, కవిత్వోదయం, కవిత్వోద్యమం ఊపిరులుగా సాగిన ఈ అక్షర కృషీవలునికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, వీరి చేతి మీదుగా మరింత కావ్యాల పంట దిగుబడి కావాలని ఆకాంక్షిస్తున్నాను.



మినీ కవితల రారాజు, సాహితీ "లెజెండ్"

సాహితీ వరేణ్యులు-3

డాక్టర్ రావి రంగారావు గారు సాహితీ మాత ముద్దుబిడ్డ. ఈ పేరు వింటే చాలు సాహితీ పూతోటలోని పూలన్నీ కూడా వీరి సాహితీ సుగంధ పరిమళాల్ని నలుదిశలా వ్యాపింఎ జేస్తాయి. వీరి సాహితీ ప్రతిభకు నక్షత్రాలు కూడా అబ్బురపడి రంగారావు గారి సాహితీ జిలుగు వెలుగులకి తమ కాంతుల్ని జోడించి మరీ సాహితీ వినీలాకాశంలో ప్రచురింపజేస్తాయి. ఇక సూర్యుడైతే రంగారావు గారు వారి కవితా సంపుటాలన్నింటికీ "తన పేరు వచ్చేలా పెట్టుకుని" సూర్యుడి పేరుని భూమండలంలో మోత మోగిస్తున్న ఈ సాహితీ సూర్యబింభం రావి రంగారావు గారి ప్రతిభకు పట్టం కట్టి మరీ అందరూ అబ్బురపడే విధంగా వారి సాహితీ జిలుగు వెలుగులకి సూర్యుడు తన కిరణాల్ని కూడా జోడించి మరీ నలుదిశల వ్యాపింప చేస్తానని చెప్తూ దీవించాడు సూర్య భగవాన్. అందుకే వీరి ప్రతిభాపాటవాలు కమనీయం, రమణీయం, అనంతం, అమోఘం.

బాల్యం-విద్యాభ్యాసం:

ఈ ఆదర్శ కవి పుంగవుడు డాక్టర్ రావి రంగారావు గారు రంగురంగుల హరివిల్లులతో, అనంతమైన ఉషోదయ కాంతులతో దేదీప్యమానంగా విరాజిల్లే గుంటూరు జిల్లా అనంతవరప్పాడులో 1952 జూలై 10వ తేదీన రావి వీరయ్య, అచ్చెమ్మ పుణ్య దంపతుల ఇంట సాహితీ మాత ముద్దుబిడ్డగా జన్మించారు. వీరు అనంతవరప్పాడు ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య, పాత గుంటూరు యాదవ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, గుంటూరు హిందూ కళాశాలలో ఇంటర్మీడియట్, గుంటూరు ఆంధ్రా లూథరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యాసంస్థలో డిగ్రీ చదువుకున్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి ఎంఏ తెలుగు అత్యధిక మార్కులతో విజయం సాధించారు. "మినీ కవితలలో మెనీ భావాలు" అంశంపై ఎం. ఫిల్., "పిల్లల్లో కవిత్వ రచన నైపుణ్యాలు" అంశంపై పీహెచ్. డి., విజయవంతంగా పూర్తి చేశారు.

ఉద్యోగ ప్రయాణం:

ఈ ఆదర్శ ఉద్యోగరత్న, సాహితీ సౌజన్య మూర్తి అటువృత్తిని ఇటు ప్రవృత్తిని సమపాళ్ళలో మేళవించి రెండింటికి సమన్యాయం చేకూర్చారు. ఈ విద్యావేత్త మొదటగా 1973 నుండి 1978 వరకు తంతి తపాలా శాఖలో టెలిగ్రాఫిస్టుగా విజయవంతంగా విధులు నిర్వహించారు. ఆ తర్వాత తనకు ఎంతో ఇష్టమైన అధ్యాపక వృత్తిలో అడుగుపెట్టి కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ఆంధ్ర బి.ఎడ్. కళాశాలలో చేరి 1979 నుండి 2010 వరకు విజయవంతంగా విధులు నిర్వహిస్తూ అన్నిదానాల్లోకెల విద్యాదానం గొప్పది అన్న నానుడిని నిజం చేస్తూ తెలుగు సజ్జెక్టుని అమ్మ ఒడిలో కూర్చునే నేర్చుకున్నంత సులువుగా విద్యార్థులకు నేర్పించి వారిని దేశం గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. వీరిలోని సేవా తత్పరతకు మెచ్చి ప్రభుత్వం వారు 2009 - 2010 విద్యా సంవత్సరానికి నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా నియమించి రంగారావు గారి లోని విద్యా ప్రతిభకు చక్కని గుర్తింపునిచ్చి గౌరవించారు.

ముచ్చటైన కుటుంబం:

డాక్టర్ రావి రంగారావు గారు గుంటూరు జిల్లాకు చెందిన నర్రా ప్రభావతిని వివాహం చేసుకున్నారు. ప్రభావతి కూడా అధ్యాపకురా లుగా విధులు నిర్వహించి విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించారు. కూతురు రావి అరుణ ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం చేస్తున్నారు. అల్లుడు లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కొడుకు కోడలు సాఫ్ట్వేర్ రంగంలో అద్భుతంగా విధులు నిర్వహిస్తూ ఆ రంగానికే వన్నె తెస్తున్నారు.


కుటుంబ సభ్యులతో...

సుగంధ పరిమళాల రచనలు:

ఈ మినీ కవితల రారాజు, బాల సాహిత్య సృష్టికర్త ఆయన సృష్టించిన కవితా సంకనాలలో స్పృశించని అంశం లేదు. సంఘసంస్కరణలు, మానవతావాదం, అవినీతి వ్యతిరేకత, దేశం మురికిని పారద్రోలడం, బాలల అభ్యున్నతికి బాటలు వేయడం, నిజాల్ని నిగ్గదీయడం లాంటివి కావ్య లక్షణాలుగా ఎంచుకొని కవితా సంపుటాలని వెన్నెల పిండారి బోసిన చందాన సాహితీ పూతోటలో అందంగా విరబూయించారు. డాక్టర్ రావి రంగారావు గారు "కలలో కవితల్ని" కంటూ, ''తెల్లచీకటిలో బహుముఖ భావ కవితల్ని'' వినిపిస్తూ, ఇంకా "సూర్యుళ్ళ గెలుపు" వినిపిస్తూ "గుడ్ మార్నింగ్ చెప్తూ" "అగ్గిపెట్టె"తో "గుండె దీపాలు" వెలిగించి "వెలుతురు వెళ్ళు"ప్రసరింపజేస్తూ "ఎన్నికల చెణుకులు" విసిరి ఆ వెను వెంటనే "సబ్బు బిళ్ళ"తో మనిషిలోని మురికిని తొలగించి "అమృత వృక్షం" విత్తులు వేసి "రావి శతకం", "అశ్వత్థవృక్షం" చెట్లు నాటి వాటిలోని మహత్తును "వింటివా ఏడుకొండల వెంకటేశా" అంటూనే "ముఖం పుల్ల"తో ప్రక్షాళన చేసి "రేజర్ లో సూర్యుడు"ని చూస్తూ "కుంకుడుకాయ"తో అవినీతి మురికిని తొలగిస్తూ "సూర్యరసం"ని ఆస్వాదిస్తూనే "ప్రభారవి"లో "సూర్యుణ్ణి నెత్తిన పెట్టుకొని" "కిరణాలు" విరజిమ్ముతుంటే ఆ కిరణాలు ఎక్కువ అవ్వడానా ఆ వేడిని తగ్గిద్దామని నదులన్నింటినీ అనుసంధానం చేసి "గుండెల్లో నదులు నింపుకొని" కూల్ కూల్ గా "కొత్త క్యాలెండర్" దేశ స్థితిగతుల్ని చెప్తూ చీకటిని తొలగించి "దారి దీపాలు" అంటే "కొత్త సూర్యుళ్ళ మొలిచి తీరాలి" అని తన కవితా సంపుటాల ద్వారా ఘంటాపదంగా చెప్పారు రావి రంగారావు గారు.

ఇంకా బాలల ప్రతిభను వెలికి తీసే విధంగా "రావి పొడుపు కథలు", "రావి బాల కథలు" వింటూ "రావి బాల గేయాలు", "రావి చెట్టు గేయాలు" పాడుకుంటూ "మినీ కవితా శిల్ప సమీక్ష"ని ఆస్వాదిస్తూ "కవితాలోచనం, "కవితా తరంగం" వ్యాస సమీక్షల్లో అంతరంగాన్ని ఆస్వాదించమని అద్భుతమైన రచనలు సాహితీ వినీలాకాశంలో విహంగ వీక్షణం చేస్తున్నాయి.

బోధనా ప్రక్రియలు:

'ప్రమిద' గ్రంథావిష్కరణలో ప్రముఖులు.

వివిధ ప్రక్రియల బోధనకు మూల్యాంకనం స్కేళ్లను అద్భుతంగా రూపొందించారు వీరు రాసిన డి.ఎడ్ తెలుగు బోధన పద్ధతులు గ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రచురించారు. అనేక విశ్వవిద్యాలయాల బి.ఎడ్ ద్వారా తెలుగు బోధనా పద్ధతులపై పాఠాలు రాశారు. ఇంకా టీచర్ ట్రైనింగ్ పద్ధతులుపై గ్రంథాలు విద్యార్థుల మెదళ్లకు పదును పెట్టే పుస్తకాలు కూడా అందంగా విరబూయించారు.

సంపాదకులుగా కదం తొక్కిన గ్రంథాలు:

సంపాదకునిగా రావి రంగారావు గారు కవులందర్నీ ఒక్క త్రాటి మీదకు తెచ్చి వారి కవితలకు చక్కని గుర్తింపునిచ్చారు. "మన బందరు కవితల సంకలనం,తొలిపంట విద్యార్థుల కవితల సంకలనం, అక్షర ప్రతిభ సంకలనం, సునామి కవితా సంకలనం, వెయ్యి నూటపదహార్లు మినీ కవితల సంకలనం"... ఇలా అనేక గ్రంథాల సంకలనాలు వీరి సంపాదకత్వంలో పురుడు పోసుకున్నాయి. అలాగే రాళ్ల బండి కవిత ప్రసాద్ అవగాహన పద్యాలను "శతావదాన కవితా ప్రసాదం, ద్వి శతావధాన కవితా ప్రసాదం" పేర్లతో వ్యాఖ్యానంతో సహా ప్రచురించి శిష్యునిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు డాక్టర్ రావి రంగారావు గారు.

సాహితీ సేవలు:

ఈ సాహితీ మాత ముద్దుబిడ్డ విధి నిర్వహణలో ఉండగా మచిలీపట్నంలో "సాహితీ మిత్రులు" అనే సాహితీ సంస్థను స్థాపించి ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మంది కొత్త కవులకు గుర్తింపునిచ్చారు. ఉద్యోగ విరమణ తర్వాత గుంటూరులో స్థిరపడి ఇక్కడ కూడా "అమరావతి సాహితీ మిత్రులు" అనే సాహితీ సంస్థను స్థాపించి కవిత్వమే ఆయుధంగా ధరించి తాను సాహితీపు తోటలో విజయం సాధించడమే కాకుండా తన వెంట ఉన్న వందలు, వేల మంది కవులకు ఆదర్శవంతంగా ఉండే విధంగా ఎంతో మంది నూతన కవలను వెలికి తీస్తూ కవి సమ్మేళనాలు పుస్తకావిష్కరణలు ఈ మాసం కవి పరిచయం ప్రతి సంవత్సరం అవినీతి వ్యతిరేక కవితల పోటీ ప్రముఖుల ప్రసంగాలు అద్భుతంగా నిర్వహిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

కరోనా విజృంభిస్తున్న వేళ కూడా వీరు సాహిత్య కార్యక్రమాలకి విశ్రాంతి అనేది ఇవ్వకుండా ఆన్లైన్లో అంటే ఫేస్బుక్ లో అమరావతి సాహితీ మిత్రులు సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించి ఫేస్బుక్ లో కూడా ఆన్లైన్లో నిర్వహించినట్లుగానే వినూత్నంగా కార్యక్రమాలు నిర్వహించి "కవులా మజాకా" అన్న చందాన కవులకు చక్కని ప్రోత్సాహాన్ని ఇచ్చి వారి ప్రతిభకు పట్టంకట్టి హ్యాట్రిక్ సాధించారు కరోనా సమయంలో.

ఇంకా వీరు "రావి రంగారావు సాహిత్య పీఠం" నెలకొల్పి ఈ పీఠం ద్వారా ఎంతోమంది కవులు వారి కవితా సంకలనాలకు చక్కని ప్రోత్సాహాన్ని, గుర్తింపుని ఇస్తూ ప్రతి సంవత్సరం ఆరుగురు కవులకు "జన రంజక కవి ప్రతిభా పురస్కారాలతో" ఘనమైన సత్కారాన్ని అందజేస్తూ వారి కవితలకి ఆకాశమంత గుర్తింపునిస్తున్నారు.

పుష్కలమైన పురస్కారాలు:

ఈ విద్యావేత్త అపర మేధావి విద్యారంగంలో అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి "ఉత్తమ అధ్యాపక అవార్డు", న్యూఢిల్లీ ఎన్.సి.ఆర్.టి. వారి జాతీయ అవార్డు అందుకుని విద్యా రంగానికే వన్నె తెచ్చిన గొప్ప విద్యా ప్రదాత.

ఈ మినీ కవితల ఉద్యమ పితామహుడు, సాహితీ సేనాని గలగల పారే సెలఏరులాగా సాహితీ రంగానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా "దేశోద్ధారక కాశీనాథని పురస్కారం, పులికంటి సాహితి సత్కృతి, ఆంధ్ర సారస్వత సమితి పురస్కారం, దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి తెలుగు విశిష్ట కవి పురస్కారం, తేజ సాహిత్య పురస్కారం, నాగభైరవ సాహిత్య పురస్కారం, మచిలీపట్నం ఆంధ్ర సారస్వత సమితి పురస్కారం, బులుసు సీతా కుమారి ఫౌండేషన్ వారి జీవిత సాఫల్య పురస్కారం, కందుకూరు తన్నీరు కోటయ్య స్మారక పురస్కారం,ఒంగోలు శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సాహిత్య సేవా సమితి వారి విశిష్ట పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం, వినుకొండ జాషువా సాంస్కృతిక సంస్థ పురస్కారం, విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు విభాగం గంటి జోగి సోమయాజి స్మారక సత్కారం, గుంటూరు సాహితీ సమాఖ్య ఉగాది సత్కారం, ఉగాది కవి పురస్కారం, ఇంకా పలు సంస్థల సత్కారాలు, సన్మానాలు..... ఇలా ఎన్నో మరెన్నో అందమైన అద్భుతమైన పురస్కారాలని సొంతం చేసుకుని ఆ పురస్కారాలకే వన్నెతెచ్చిన గొప్ప మహిమాన్విత మూర్తి డాక్టర్ రావి రంగారావు గారు.

ఈ అవిశ్రాంత సాహితీ సేవకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, యువకులకు స్ఫూర్తి ప్రదాత, తన సమకాలీన కవులకు ఆదర్శమూర్తి, మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మినీ కవితల నెల రాజు సకల జనావళి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న డాక్టర్ రావి రంగారావు గారు సాహిత్యంలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తూ, కొత్త కవుల్ని ఉత్తేజపరుస్తూ, సాహితీ జిలుగు వెలుగుని ఈ భూదేవంత ప్రాంగణంలో ప్రసరింపజేస్తూ ఈ భూమ్యాకాశాలు ఉన్నంత వరకు పున్నమినాటి చంద్రుడిలా వెలిగిపోవాలని కోరుకుంటూ డాక్టర్ రావి రంగారావు గారికి జేజేలు అర్పిస్తున్నాను.

(జులై 10 డా॥ రావిరంగారావు జన్మదిన సందర్భంగా..)

-పింగళి భాగ్యలక్ష్మి
-9704725609

విశ్రాంత సీబిఐ అధికారి జేడి లక్ష్